జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 27, ఆగస్టు 2023 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## అమరావతిలో డీప్ టెక్నాలజీ ఐకానిక్ భవనం

- 2029 నాటికి 5 లక్షల ఐటీ వర్క్ స్టేషన్లు
- యువతలో నిత్యం నైపుణ్యం పెంచే కార్యక్రమం
- స్టార్టప్‌లకు రూ.25 లక్షల వరకూ సీడ్ ఫండింగ్
- నూతన ఐటీ పాలసీలో ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి సమీక్ష



**అమరావతి,మహానాడు:**

రాష్ట్ర రాజధాని అమరావతిలో డీప్ టెక్నాలజీ ఐకానిక్ భవనం నిర్మించాలని, ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. యువత భవిష్యత్ అంతా డీప్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వంటి నూతన టెక్నాలజీల పైనే ఆధారపడి ఉంటుందని చెప్పారు. నాడు హైదరాబాద్‌లో ఐటీని ప్రమోట్ చేసేందుకు హైటెక్ సిటీ నిర్మించామని, ప్రస్తుతం డీప్ టెక్నాలజీతో ఉత్పన్నమయ్యే అవకాశాలను మిగతా.. 2లో



“మాస్ లీడర్‌గా పేరున్న మాజీ మంత్రి, జనసేన నేత బాలినేని శ్రీనివాసరెడ్డికి ఖాళీగా ఉన్న మంత్రి పదవి ఇవ్వబోతున్నారా? దానికంటే ముందు ఆయనకు ఎమ్మెల్సీ ఇచ్చేందుకు రంగం సిద్ధమయిందా? జనసేన దళపతి-డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆ మేరకు బాలినేనికి నిర్దిష్ట హామీ ఇచ్చారా? నలుగురు వైసీపీ ఎమ్మెల్సీల రాజీనామాలపై మండలి చైర్మన్ నిర్ణయం తీసుకోవడమే ఇక త రువాయా? ఇదీ ఇప్పుడు కూటమి వర్గాల్లో జరుగుతున్న హాట్ టాపిక్.

## క్యాబినెట్ బెర్తు బాలినేనికేనా?

- మంత్రిమండలిలో ఇంకా ఒక స్థానం ఖాళీ
- బాలినేనికి ఎమ్మెల్సీ ఖరారు
- మండలి చైర్మన్‌కు వైసీపీ ఎమ్మెల్సీల రాజీనామా
- ఇంకా వాటిని ఆమోదించని మండలి చైర్మన్
- జయమంగళ వెంకటరమణ స్థానం బాలినేనికే
- బాలినేనికి ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవి?
- మాట ఇచ్చిన పవన్ కల్యాణ్?
- చంద్రబాబుతో ఇప్పటికే పవన్ కల్యాణ్ భేటీ
- మండ లి చైర్మన్ నిర్ణయమే తరువాయి
- మండలి చైర్మన్ తాత్సారంపై గవర్నర్‌కు ఫిర్యాదు

**(మార్తి సుబ్రహ్మణ్యం)**



ఉమ్మడి ప్రకాశం జిల్లా కేంద్రంగా రాయలసీమ, కోస్తా జిల్లాల రాజకీయాల్లో పట్టున్న మాస్ లీడర్-అజాతశత్రువుగా పేరున్న బాలినేని శ్రీనివాసరెడ్డిని, త్వరలో మంత్రి పదవి వరించబోతుందన్న చర్చకు తెరలేచింది. జయమంగళ వెంకట రమణ తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి, జనసేనలో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఆ మేరకు ఆయన రాజీనామా చేసిన స్థానాన్ని బాలినేనితో భర్తీ చేసి, తర్వాత బాలినేనిని క్యాబినెట్‌లో కూడా తీసుకునేం దుకు రంగం సిద్ధమయినట్లు సమాచారం.

మిగతా.. 2లో




## ప్రజాస్వామ్యానికి రాజ్యాంగమే రక్ష

- కాలరాయాలని చూస్తే ఓటుతో గుణపాఠం
- అంబేద్కర్ ఆశాయాలు నెరవేరుద్దాం - సమానత్వం సాధిద్దాం
- వందేళ్ల స్వాతంత్ర్య దినోత్సవం నాటికి తెలుగువారిదే అగ్రపథం
- ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తాం - రాజ్యాంగాన్ని పూజిస్తాం
- మా ప్రభుత్వం రాకతో రాష్ట్రంలో స్వేచ్ఛా స్వాతంత్రం
- రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి,మహానాడు:**

ప్రజాస్వామ్యానికి రాజ్యాంగమే రక్ష అని, మన రాజ్యాంగం ఎంతో ధృడమైనదని.. దానికి ఎవరూ ఏమి చేయలేరని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అరాచకశక్తులు అధికారంలోకి వచ్చి రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తే ప్రజలు రాజ్యాంగం ఇచ్చిన ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెబుతారని ముఖ్యమంత్రి హెచ్చరించారు. తమ ప్రభుత్వం రాకతో రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి



పునర్జీవం వచ్చిందన్నారు.

స్వాతంత్ర్యానికి పూర్వం ఎన్నో అసమానతల నుంచి సమానత్వం దిశగా భారతదేశం అడుగులు వేస్తోందంటే దానికి రాజ్యాంగం నిర్దేశించిన మార్గంతోనే సాధ్యమవుతోందని చెప్పారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగ స్ఫూర్తితో నడచుకోవాల్సి ఉందన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవ వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.

**అతి గొప్ప రాజ్యాంగం మనది**

ముఖ్యమంత్రి మాట్లాడుతూ 1949 నవంబరు 26న భారత రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ఆమోదించి నేటికి 75 సంవత్సరాలు పూర్తయ్యిందని, ఇంతటి శుభదినం మనందరికీ ఎంతో విశిష్టమైందని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ దేశాల్లో భారత దేశ రాజ్యాంగం అతిపెద్ద లిఖిత రాజ్యాంగమని దీని రచనకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సారథ్యంలోని 299 మంది సభ్యులతో కూడిన రాజ్యాంగ రచనా సంఘం 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు మిగతా.. 2లో

● పాపాల్

## విజయ్.. జైల్ పాల్!

- రఘురామరాజును కస్టోడియల్ టార్చర్ చేసిన నాటి అడిషనల్ ఎస్పీ విజయ్‌పాల్
- ఇన్నాళ్లూ కోర్టు రక్షణ కవచంతో బయటతిరుగుతున్న వైనం
- సుప్రీంకోర్టు ఆదేశాలతో పోలీసులకు స్వేచ్ఛ
- విజయ్‌పాల్‌ను విచారించిన ప్రకాశం ఎస్పీ
- తెలియదు.. గుర్తులేదన్న జవాబుతో పాల్ అతి తెలివి
- అఖరికి అరెస్టుతో విజయపాల్ కథ గుంటూరు సబ్‌జైలుకు
- కొంతవరకూ ఫలించిన రఘురామరామకృష్ణంరాజు పోరాటం





**(సుబ్బు)**

నాటి నర్సాపురం వైసీపీ తిరుగుబాటు ఎంపీ, నేటి డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజును ఆయన పుట్టినరోజున హైదరాబాద్ నుంచి ఎత్తుకొచ్చి.. కస్టోడియల్ టార్చర్ పెట్టిన నాటి సీఐడీ అడిషనల్ ఎస్పీ విజయపాల్‌ను, పోలీసులు ఎట్టకేలకూ అరెస్టు చేశారు. ఇన్నాళ్లూ విచారణలో పోలీసులను ముప్పు తిప్పలు పెట్టి, మూడు చెరువులు నీళ్లు తాగించిన విజయ్‌పాల్‌ను ఆ కేసు విచారణాధికారి అయిన ప్రకాశం జిల్లా ఎస్పీ అరెస్టు చేసి, ఒంగోలు పోలీసుస్టేషన్‌కు తరలించారు. నేడు గుంటూరు సబ్ జైలుకు తరలించనున్నారు. ఆ మేరకు రిమాండ్ రిపోర్టు తయారుచేశారు. దీనితో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు పోరాటం కొంతవవరకూ ఫలించినట్టయింది. ఇక ఇదే కేసులో ఫిర్యాదు ఎదుర్కొంటున్న నిఘా మాజీ దళపతి పీఎస్సార్ ఆంజనేయులు, మిగతా.. 2లో

రూ. 10 వేల కోట్ల పెట్టుబడుల లక్ష్యంతో

## నూతన టెక్స్ టైల్ పాలసీ

- గార్మెంట్ ఫ్యాక్టరీల ద్వారా మహిళలకు పెద్ద ఎత్తున ఉపాధికల్పించడమే లక్ష్యంగా నూతన పాలసీ

**అమరావతి,మహానాడు:**

రాష్ట్రంలో సమృద్ధిగా పెట్టుబడుల సాధించడం ద్వారా పారిశ్రామిక అభివృద్ధిని సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన పాలసీలు ప్రకటిస్తోంది. ఇప్పటికే 10కిపైగా పాలసీలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలో కొత్తగా టెక్స్ టైల్ పాలసీని తీసుకువచ్చేందుకు నిర్ణయించింది. దీనిలో మిగతా.. 2లో



## కుల గణన @ సామాజిక న్యాయం 3.0

- ఎంత జనాభాకు అంత భాగస్వామ్యం
- తెలంగాణలో సామాజిక, ఆర్థిక, కుల సర్వే 92 శాతం పూర్తి
- సంవిధాన్ రక్షక్ అభియాన్ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**ఢిల్లీ,మహానాడు:**

దేశవ్యాప్తంగా కుల గణన అనేది కాంగ్రెస్ ఆధ్వర్యంలో సాధించే



సామాజిక న్యాయం మూడో ఉద్యమమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రథమ ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ నుంచి ఇందిరా గాంధీ వరకు ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు, బ్యాంకుల జాతీయీకరణ వంటి కార్యక్రమాలతో సామాజిక న్యాయం మొదటి దశ సాధిస్తే... రాజీవ్ గాంధీ హయాంలో 18 ఏళ్లకే ఓటు హక్కు.. మండల్ కమిషన్ నివేదిక వంటి కార్యక్రమాలతో సామాజిక న్యాయం ఏ 2.0 పూర్తయిందని.. ఇప్పుడు సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీల ఆధ్వర్యంలో కుల గణనకు సామాజిక న్యాయంఏ 3.0 ప్రారంభమైందన్నారు.

సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ మహా యుద్ధం ప్రకటించారని... ఆయన బాటలో నడుస్తూ తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సామాజిక, ఆర్థిక, కుల సర్వే మొదలుపెట్టిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో సర్వే 92 శాతం పూర్తయిందని ముఖ్యమంత్రి వెల్లడించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీ తలకటోరా స్టేడియంలో మంగళవారం నిర్వహించిన సంవిధాన్ రక్షక్ అభియాన్ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు.

తెలంగాణలో కుల సర్వే పూర్తి కాగానే తాము సామాజిక న్యాయం మూడో మహా యుద్ధాన్ని ముందుకు తీసుకెళతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. జితని భాగి దారి.. ఉతని హిస్సే దారి.. (How much population you have community must get that much resources) కచ్చితంగా అమలు కావాలని ఆయన అభిప్రాయపడ్డారు. పదేళ్లుగా దేశంలో రాజ్యాంగం ప్రమాదం లో ఉందని, రాజ్యాంగ రక్షణకు రాహుల్ గాంధీ దేశ వ్యాప్త ఉద్యమం చేపట్టారన్నారు. రాహుల్ చేపపట్టిన ఉద్యమంలో ప్రజలు భాగస్వాములైనందునే మోదీ 400 వందల సీట్లు అడిగితే ప్రజలు కేవలం మిగతా.. 2లో



బాపూ ఘాట్ అభివృద్ధికి 222.27

## ఎకరాలు బదిలీ చేయండి

- రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌కు సీఎం రేవంత్ రెడ్డి వినతి
- మామునూరు విమానాశ్రయ పనులకు అనుమతి ఇవ్వండి.
- పాల్వంచ, అంతర్గాం, ఆదిలాబాద్ విమానాశ్రయాలు మంజూరు చేయండి..
- పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడుకు సీఎం రేవంత్ వినతి

**ఢిల్లీ,మహానాడు:**

హైదరాబాద్‌లో ఈసా, మూసీ నదుల సంగమ స్థలంలోని బాపూ ఘాట్ అభివృద్ధికి రక్షణ శాఖ పరిధిలోని 222.27 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని మిగతా.. 8లో

## ఇస్కాన్ గురువు చిన్మయ్ కృష్ణదాస్ బ్రహ్మచారి అరెస్ట్

- బంగ్లాదేశ్ ప్రభుత్వచర్యపై భారత్ ఆందోళన
- బెయిల్ నిరాకరణపై ఆందోళన
- బంగ్లాలో హిందువులపు దాడుల పట్ల ఆవేదన

**ఢాకా,మహానాడు:**

ఇస్కాన్ గురువు చిన్మయ్ కృష్ణదాస్ బ్రహ్మచారిని బంగ్లాదేశ్ ప్రభుత్వం అరెస్ట్ చేయడంపై భారత్ విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. బంగ్లాదేశ్‌లో మైనార్టీ హిందువుల భద్రత పట్ల చిన్మయ్ కృష్ణదాస్ బ్రహ్మచారి గత నెలలో అక్కడ జరిగిన ఓ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ క్రమంలో మిగతా.. 8లో





03

జర్నలిస్టులపై మీకెందుకంత కక్ష?



03

రేవంత్ రెడ్డి పాలన పిచ్చోడి చేతిలో రాయి అన్నట్లుగా ఉంది



03

కల్లాల్లో ఉన్న ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేయాలి

## ఫాఫం.. వర్మ.. ఖర్మ!



కుర్రాడిగా ఉన్నప్పుడు కసితో పట్టుదలతో శివ సినిమా తీసి తెలుగు సినిమా ప్రపంచంలో సరికొత్త ట్రెండ్ సృష్టించావ్

అక్కినేని వారసుడికి స్టార్‌డమ్ ఇచ్చావ్

అదే ఊపుతో.. అదే ఉత్సాహంతో మరో నాలుగైదు బ్లాక్ బస్టర్స్ తీసి అందరి దృష్టి నీ మీద పడేలా చేసుకున్నావ్..

ఆ దెబ్బకి ముంబై లో కంపెనీ పెట్టే స్థాయికి ఎదిగి ఏకంగా అమితాబ్ ని డైరెక్ట్ చేసే స్థాయికి పెరిగావు

ఒంట్లో పులుసు అయిపోయినప్పుడే తప్పుకోమని శోభన్ బాబు చెప్పిన మాట వినుంటే ట్రెండ్ సెట్టర్ వర్మ గా నీ పేరు తెలుగు చిత్ర పరిశ్రమలో చిరస్థాయిగా నిలిచిపోయి ఉండేది

ఇలా కనిపించిన వారి జీవిత చరిత్రలు తియ్యాల్సిన పని ఉండేది కాదు

ముంబై నుంచి దిగుమతి చేసుకున్న హీరోయిన్ల తొడలు..పాదాలు చూపించి సినిమాలు తీసుకునే దౌర్భాగ్యపు పరిస్థితి వచ్చేది కాదు

చిత్ర పరిశ్రమలో మంచి పేరు సంపాదించుకోవడం వేరు

సంపాదించుకున్న మంచి పేరును నిలుపుకోవడం వేరు.

నీ ముందు ఎంతోమంది దర్శకులు చక్కటి సినిమాలు తీసి ఎంతో మంచి పేరు తెచ్చుకుని ఈ రోజుకీ ఆ మంచి పేరుని తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చిరస్థాయిగా నిలుపుకున్నారు

సరే సినిమా నీ పాషన్ కాబట్టి నీకు ఇష్టమైన సినిమాలు నువ్వు తీసుకుంటావ్

ఇష్టమైన వాడు టికెట్ కొనుక్కుని చూస్తాడు.

ఇష్టం లేనివాడు మానేస్తాడు అంటావ్ అంతేగా

ఓకే అదలా ఉంచితే ఐడెంటిటీ క్రైసిస్ కోసం నువ్ చేసే పనులు నీ విలువను పెంచకపోగా మరింత తగ్గిస్తున్నాయని గుర్తించలేకపోతున్నావ్

చేతిలో ట్విట్టర్ ఉంది కదా అని ఎవరిమీద పడితే వాళ్ళ మీద సెటైర్లు వేస్తే.. ట్రోలింగ్ చేస్తే కాలం ఒక్కలా ఉంటుందేంటి?

సమయం వచ్చినప్పుడు బదులు తీర్చుకుంటుంది. వాళ్ల డిప్యూటీ సీఎంని అంటే వాళ్ళ పోలీసులు ఊరుకుంటారెంటీ?

ఇదిగో ఇలాగే వేటాడుతారు

ఆఖరికి వాళ్ళని తప్పించుకోవడం కోసం ఎక్కడెక్కడో తల దాచుకోవాల్సిన ఖర్మ ఏంటి బాసూ !

ఒక్కటి గుర్తు పెట్టుకో

మన ఇష్టం వచ్చినట్టు ఆడటానికి ఇది సినిమా కాదు.. జీవితం

**- పరేష్ తుర్లపాటి**

జనం గుండె చప్పుడు

# మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 27, ఆగస్టు 2023 ||


## విజయ్.. జైల్ పాల్!

మొదటి పేజీ తరువాయి..

సీఐడీ మాజీ బాస్ పివి సునీల్, నాటి గుంటూరు ప్రభుత్వాసుపత్రి సూపరెంటెండెంట్ ప్రభావతి మిగిలారు. తాజా పరిణామం అటు రఘురామకృష్ణంరాజు అభిమానులకు, ఇటు కూటమి వర్గాలకు సంతోషం కలిగించేదే. జగన్ జమానాలో ప్రత్యర్థులపై దాడికి కేంద్రంగా మారిన సీఐడీలో చెలరేగిన, నాటి అడిషనల్ ఎస్పీ విజయ్‌పాల్ పాపం పండింది. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు ఫిర్యాదు మేరకు.. గత కొద్దిరోజుల నుంచి విచారిస్తున్న విజయ్‌పాల్‌ను, ఆ కేసు పర్యవేక్షిస్తున్న ప్రకాశం జిల్లా ఎస్పీ అరెస్టు చేశారు. ఒంగోలులో పాల్‌ను విచారించిన తర్వాత అరెస్టు చేసి, రాత్రి ఒంగోలు పోలీసుస్టేషన్‌కు తరలించారు. నేడు గుంటూరు సబ్‌జైలుకు తరలించనున్నారు.

నిజానికి విజయ్‌పాల్ గత కొద్దినెలల నుంచీ, విచారణలో పోలీసులకు చుక్కలు చూపిస్తున్నారు. నాకు తెలియదు.. గుర్తు లేదు.. మర్చిపోయా అనే పడికట్టు పదాలతో పోలీసులను విసిగెత్తిస్తున్నారు. తనను విచారించే స్థాయి నీకు లేదంటూ.. సాటి అడిషనల్ ఎస్పీకి స్పష్టం చేసిన విజయ్‌పాల్ దెబ్బకు, ప్రభుత్వం ఏకంగా విచారణాధికారినే మార్చాల్సి వచ్చింది. ఆ తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించిన విజయపాల్‌కు, అక్కడ భంగపాటు ఎదురయింది. దానితో పాల్‌ను అరెస్టు చేసే అవకాశం వచ్చింది.

కాగా ఈ కేసులో తనను వేధించిన వారిలో నాటి ఇంటలిజన్స్ ఏడీజీ పీఎస్సార్ సీతారామాంజనేయులు, సీఐడీ చీఫ్ పివి సునీల్, గుంటూరు ప్రభుత్వాసుపత్రి సూపరెంటెండెంట్ డాక్టర్ ప్రభావతిపై చర్య తీసుకోవాలని, రఘురామకృష్ణంరాజు గుంటూరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇప్పుడు అందులో నిందితుడిగా ఉన్న, విజయపాల్‌ను అరెస్టు చేసిన నేపథ్యంలో.. ఇక మిగిలిన వారిపై చర్యలకు ఎప్పుడు ఉపక్రమిస్తారన్న ఉత్కంఠ నెలకొంది.



ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



వయనాడ్ ఎంపీగా భారీ మెజారిటీతో గెలిచిన ప్రియాంక గాంధీకి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



గ్రామీణ నీటి సరఫరా విభాగం మరియు పారిశుద్ధ్య నిర్వహణ శాఖ (ఆర్.డబ్ల్యూ.ఎస్ అండ్ శానిటేషన్) అధికారులతో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.




ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే గారిని మర్యాద పూర్వకంగా కలిసిన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బి.ఆర్. నాయుడు , మాజీ మంత్రి హరీష్ రావుని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

**ఢిల్లీ:** కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడుతో భేటీ అయిన 20 సూత్రాల అమలు చైర్మన్ లంకాదినకర్



# క్యాబినెట్ బెర్తు బాలినేనికేనా?

మొదటి పేజీ తరువాయి..

ఆ మేరకు గుడివాడలో షాడో ఎమ్మెల్యేగా ప్రచారంలో ఉన్న ఒక నాయకుడు.. ఇప్పటికే వెంకటరమణతో మాట ముచ్చట్లు పూర్తి చేసినట్లు ప్రచారం జరుగుతోంది. వెంకటరమణకు పార్టీలో గౌరవ ప్రద స్థానం ఇచ్చేలా ఒప్పందం కుదిరినట్లు చెబుతున్నారు. వెంకట రమణ త్యాగానికి ఆమేరకు 'తగిన ప్రతిఫలం' లభించనుందన్నమాట. ఆ మేరకు గుడివాడ షాడో ఎమ్మెల్యే రంగం సిద్ధం చేసినట్లు, కృష్ణా జిల్లా రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది.

నిజానికి ఎన్నికలకు ముందే బాలినేనిని పార్టీలోకి రావాలని చంద్రబాబునాయుడు ఆహ్వానించారు. గెలిచిన తర్వాత మంత్రి పదవి కూడా ఇస్తామని ఆఫర్ చేశారు. కానీ చివరి వరకూ ఎలాంటి నిర్ణయం తీసుకోలేని బాలినేని, అయిష్టంగానే వైసీపీ నుంచి ఒంగోలు అభ్యర్థిగా పోటీ చేశారు. మాగుంటకు సీటు ఇవ్వకుండా చెవిరెడ్డి భాస్కరరెడ్డికి ఎంపీ సీటు ఇవ్వడం, జిల్లాలో తాను సూచించిన చంద్రశేఖర్‌కు తప్ప.. మిగిలిన వారికి తన అభీష్టానికి వ్యతిరేకంగా సీట్లు ఇవ్వడం, తన నియోజకవర్గంలో పేదలకు పట్టాల విషయంలో తాను ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు చివరి వరకూ చేసిన ప్రయత్నాలను జగన్-సీఎంఓ పట్టించుకోకపోవడంపై బాలినేని అప్పట్లోనే జగన్ వైఖరిపై అసంతృప్తితో ఉండేవారు.

తన సన్నిహితుడు మాజీ మంత్రి శిద్దా రాఘవరావుకు దర్శి సీటు సిఫార్సు చేసినా, జగన్ ఇవ్వకపోవడం కూడా బాలినేని అసంతృప్తికి మరో ప్రధాన కారణం. ఒంగోలు నగరంలో పట్టాలకు సంబంధించిన భూసేకరణ నిధులను, ఎన్నికల ముందు విడుదల చేసినా ఫలితం దక్కలేదు. పైగా తనను రాజకీయంగా అణచివేసేందుకు ప్రయత్నించే, వైవి సుబ్బారెడ్డిని జగన్ ప్రోత్సహించడం కూడా బాలినేనికి రుచించేది కాదు.

అయినా అన్నీ భరించి వైసీపీలో కొనసాగిన బాలినేని, ఆ ఎన్నికల్లో ఓడిపోవలసి వచ్చింది. మంత్రి పదవి తొలగించిన తర్వాత అనేకసార్లు జగన్ అపాయింట్‌మెంట్ కోసం ప్రయత్నించినా లభించకపోవడంతో, విసిగి వేసారి హైదరాబాద్‌కు వెళ్లిపోయిన సందర్భాలు కోకొల్లలు. ఉమ్మడి ప్రకాశం, గుంటూరు, కర్నూలు, కడప జిల్లాల్లో బాలినేని పరిచయాలు-ప్రభావం తె లిసిన సజ్జల-విజయసాయిరెడ్డి రంగంలోకి దిగి, బాలినేనిని బుజ్జగించిన సంఘటలకు లెక్కలేదు.

చివరకు విజయసాయిరెడ్డి చేతులెత్తేయడంతో, సజ్జల రంగంలోకి దిగినా ప్రయోజనం లేకుండా పోయింది. కాగా విశాఖలో బాలినేనికి చెందిన క్వారీని ఎన్నికల ముందు తీసుకున్న జగన్, ఎంతకూ దానికి సంబంధించి డబ్బులు ఇవ్వకపోవడం.. ఎన్నికల తర్వాత జగన్‌తో భేటీ అయిన సందర్భంలో.. 'నేనే నష్టాల్లో ఉన్నా.అప్పుల పాలయ్యా. నా దగ్గర డబ్బులు లేవ'న్న జగన్ మాటలు, బాలినేనిని మనస్తాపానికి, ఆగ్రహానికి గురి చేసింది.

నిజానికి అంతకుముందే బాలినేని ఎన్నికలకు భారీ స్థాయిలో అప్పుచేశారని, ఆ క్రమంలో హైదరాబాద్‌లో ఆస్తి కూడా అమ్మేసినట్లు ప్రచారం జరిగింది. ఆ తర్వాతనే ఆయన జనసేనలో చేరేందుకు మానసికంగా సిద్ధమయ్యారు. జగన్ తనకు న్యాయంగా ఇవ్వాల్సిన డబ్బులు కూడా ఇవ్వకుండా మోసం చేయడాన్ని, ఆయన బంధువు కూడా అయిన బాలినేని, జీర్ణించుకోలేకపోయారన్నది ఆయన అనుచరుల వాదన. ఒకదశలో మామా అల్లుళ్లకు ఇవన్నీ అలవాటేనని, బాలినేని బె దిరించడం-జగన్ తన వారితో ఆయనను బుజ్జగింపచేయడం మామూలేనన్న మాట కూడా అప్పట్లో బాగా వినిపించేది. అందువల్ల బాలినేని పార్టీ మారబోరన్న ధీమా ఉండేది. ఎప్పుడైతే తాను కూడా అప్పులపాలయ్యా. నా దగ్గర డబ్బుల్లేవని జగన్ జవాబు ఇచ్చారో, అప్పుడే పార్టీ నుంచి బయటకు రావాలని నిర్ణయించుకున్నట్లు బాలినేని అనుచరులు చెబుతున్నారు.

తర్వాత జనసేనాధిపతి పవన్‌తో భేటీ అయిన సందర్భంలోనే మంత్రి పదవి హామీ ఇచ్చారని, పార్టీలో మీకు తగిన గౌరవం ఇస్తానని, మీ గౌరవానికి ఎలాంటి భంగం వాటిల్లనివ్వనని భరోసా ఇచ్చినట్లు సమాచారం. అందుకు తగినట్లుగానే రాజీనామా చేసిన ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ స్థానంలో.. బాలినేనికి ఎమ్మెల్సీ ఇచ్చి, మంత్రి పదవి కూడా ఇప్పించేందుకు పవన్ కల్యాణ్ చిత్తశుద్ధితో ప్రయత్నించడం విశేషం. కాగా ప్రస్తుతం క్యాబినెట్‌లో ఒక మంత్రి పదవి ఖాళీగా ఉన్న విషయం తెలిసిందే. సో..దానిని బాలినేనితో భర్తీ చేయనున్నట్లు స్పష్టమవుతోంది. బాలినేని జనసేనలో చేరిన తర్వాత ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఆ పార్టీ బాగా బలపడింది. ఇక ఆయన మంత్రి పదవి ఇస్తే, వైసీపీలోని చాలామంది మాజీ ఎమ్మెల్యేలు జనసేనలో చేరడం ఖాయం.

అయితే శాసనమండలి చైర్మన్ మోషెన్‌రాజు, తన వద్దకు వచ్చిన ఎమ్మెల్సీల రాజీనామా లేఖను ఆమోదించకుండా ఆలస్యం చేస్తున్నారు. ఇప్పటికే పలువురు వైసీపీ ఎమ్మెల్సీలు తమ పదవులకు రాజీనామా చేసి, స్పీకర్ ఫార్మాట్‌లోనే రాజీనామా లేఖలు సమర్పించారు. ఇప్పటి వరకూ చైర్మన్ వాటిని ఆమోదించకుండా, తాత్సారం చేయడంపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. దీనికి సంబంధించి రాజీనామా లేఖలు ఇచ్చిన ఎమ్మెల్సీలు.. గవర్నర్‌ను కలిసి మండలి చైర్మన్‌పై ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

వైసీపీ ఎమ్మెల్సీలయిన పోతుల సునీత, కర్రి పద్మశ్రీ, జయమంగళ వెంకటరమణ, బల్లి కల్యాణచక్రవర్తి తమ పదవులకు స్పీకర్ ఫార్మాట్‌లోనే రాజీనామా లేఖలు సమర్పించారు. అయితే ఇప్పటివరకూ మండలి చైర్మన్ వాటిని ఆమోదించకుండా పెండింగ్‌లో పెట్టారు. ఈ విషయంలో వైసీపీ అధినేత జగన్ ఒత్తిళ్లు ఉన్నట్లు పార్టీవర్గాల్లో ప్రచారం జరుగుతోంది. మండలి చైర్మన్ మోషెన్‌రాజు కూడా, వైసీపీ హయాంలోనే చైర్మన్‌గా ఎన్నికైన విషయం తెలిసిందే.

నిజానికి రాజీనామా చేసిన వైసీపీ ఎమ్మెల్సీల త్యాగానికి తగిన ప్రతిఫలం దక్కేలా ఏర్పాట్లు చేశారని, అందువల్ల వారు కూడా రాజీనామా చేసేందుకు సుముఖంగానే ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. వైసీపీ రాజ్యసభ సభ్యుల రాజీనామాల వ్యవహారంలో కూడా త్యాగధనులకు 'తగిన ప్రతిఫలం' దక్కేలా చూస్తున్నట్లు చెబుతున్నారు. ఒక్క బీద మస్తాన్‌రావు మాత్రం, తనకు తిరిగి ఎంపీ ఇవ్వాలన్న షరతుతోనే రాజీనామా చేశారంటున్నారు. మోపిదేవి వెంకటరమణ మాత్రం తనకు ఎమ్మెల్సీ ఇచ్చి, వచ్చే ఎన్నికల్లో రేపల్లె టీడీపీ సీటు ఇచ్చే ఒప్పందంతో ఎంపీ పదవికి రాజీనామా చేశారంటున్నారు.

## అమరావతిలో డీప్ టెక్నాలజీ ఐకానిక్ భవనం

మొదటి పేజీ తరువాయి..

అందిపుచ్చుకునే దిశగా డీప్ టెక్నాలజీ ఐకానిక్ భవనం ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు.

### 2029 కల్లా 5 లక్షల వర్క్ స్టేషన్లు

నూతన ఐటీ పాలసీపై మంగళవారం తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... ఐటీ సంస్థలు, ఐటీ డెవలపర్లకు ఇవ్వాల్సిన ప్రోత్సాహంపైనా చర్చించారు. 2029 కల్లా రాష్ట్రంలో 5 లక్షల వర్క్ స్టేషన్లు, 2034 కల్లా 10 లక్షల వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

కో-వర్కింగ్ స్పేస్‌లు, కార్యాలయ సముదాయాల నిర్మాణానికి అవసరమైన భూములు సబ్సిడీపై లీజుకివ్వడం, సింగిల్ విండో విధానంలో మౌలిక వసతుల కల్పనకు అనుమతులు ఇవ్వడం, ఐటీ సంస్థలకు ఇండస్ట్రియల్ పవర్ టారిఫ్ కింద తీసుకురావడం వంటి అంశాలపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. స్టార్టప్ పాలసీలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళలకు రూ.25 లక్షల వరకూ సీడ్ ఫండింగ్ ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. నూతన ఐటీ పాలసీపై ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ తన అభిప్రాయాలు వెల్లడించారు.

### ఐఐటీలతో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్టీఐహెచ్) అనుసంధానం

రాష్ట్రంలో ఇన్నోవేషన్, స్టార్టప్ ఎకోసిస్టమ్ అభివృద్ధి కోసం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు అనుసంధానంగా రాష్ట్రంలో ఐదు జోనల్ ఇన్నోవేషన్ హబ్‌ల ఏర్పాటుపై ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. సెంట్రల్ ఆంధ్ర, రాయలసీమ, దక్షిణాంధ్ర, గోదావరి, ఉత్తరాంధ్ర.. ఇలా ఐదు ప్రాంతాల్లో జోనల్‌హబ్‌లకు కేంద్రంగా అమరావతిలో 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్' పనిచేయాలని చెప్పారు. 5 జోనల్ హబ్‌లకు దేశంలోని 25 ఐఐటీలను అనుసంధానం చేయాలన్నారు.

### ప్రతి నెలా నూతన ఉద్యోగాల కల్పనే లక్ష్యం

నెలకు రాష్ట్రంలో ఎంతమందికి ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో అధికారులు పని చేయాలని అన్నారు. పాలసీ ప్రకటన అనంతరం జిల్లా కలెక్టర్లు కూడా వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను గుర్తించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల తో రాష్ట్రంలో ఎంతమంది వర్క్ ఫ్రం హెూం కింద పనిచేస్తున్నారో మదింపు చేయాలన్నారు. తద్వారా



ఆయా ప్రాంతాల్లో వర్క్ స్టేషన్ల ఏర్పాటుపై స్పష్టత వస్తుందన్నారు. వర్క్ స్టేషన్లకు వచ్చి పని చేసుకునే వారికి భవిష్యత్ అవసరాలకు తగ్గట్లుగా స్కిల్ అప్‌గ్రేడ్ చేయాలన్నారు. గ్రామాల్లో నాలెడ్జ్ ఉన్న యువత మెండుగా ఉన్నారని, కానీ సరైన స్కిల్ లేకపోవడంతో రాణించలేకపోతున్నారని, ఆ మేరకు వారిలో నైపుణ్యం పెంపొందించాల్సి ఉందన్నారు.

### డెవలపర్లకు కేటగిరీల వారీగా రాయితీలు :-

ఐటీ సంస్థల కోసం మౌలిక వసతులు కల్పించే డెవలపర్లకు ఇచ్చే రాయితీలను ప్రభుత్వం మూడు కేటగిరీలుగా విభజించింది.

కో వర్కింగ్ స్పేస్‌లు, నైబర్‌హుడ్ వర్కింగ్ స్పేస్‌లు, ఐటీ క్యాంపస్‌లకు వాటి సీట్ల సామర్థ్యం, కార్యాలయ సముదాయం విస్తీర్ణానికి అనుగుణంగా సబ్సిడీలు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. కో వర్కింగ్ స్పేస్‌కు సబ్సిడీ పొందాలంటే కనీసం 100 సీట్ల సామర్థ్యం కానీ, 10 వేల చదరపు అడుగుల కార్యాలయ సముదాయం ఉండాలి.

అలాగే నైబర్‌హుడ్ వర్కింగ్ స్పేస్‌కు పది సీట్ల సామర్థ్యం కానీ, వెయ్యి చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ తప్పనిసరి. ఐటీ క్యాంపస్‌కు వచ్చేసరికి 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. రూ. 30 కోట్ల టర్నోవర్ కానీ కనీసం 100 మందికి ఉద్యోగాలు కల్పించే ఐటీ సంస్థలకు ప్రోత్సాహకాలు ఇచ్చేలా తుది ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

## రూ.10 వేల కోట్ల పెట్టుబడుల లక్ష్యంతో నూతన టెక్స్ టైల్ పాలసీ

మొదటి పేజీ తరువాయి..

భాగంగా నూతన టెక్స్‌టైల్ పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.

రూ.10 వేల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా నూతన టెక్స్ టైల్ పాలసీ రూపకల్పన చేశారు. దీని ద్వారా 2 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చు. కొత్త పాలసీలో ప్రోత్సాహకాలు ఇచ్చి వీవింగ్, ప్రాసెసింగ్, గార్మెంట్స్ అండ్ ఇంటిగ్రేటెడ్ యూనిట్స్ కు ప్రోత్సాహం ఇవ్వాలని నిర్ణయించారు. కొత్త పాలసీలో భాగంగా కేపిటల్ సబ్సిడీ పెంచనున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలతో పాటు మహిళలకు అదనంగా ప్రోత్సాహకాలు ఇచ్చే అంశంపై ప్రతిపాదించారు. 2018-23 పాలసీ కంటే మరింత మెరుగ్గా ఈ పాలసీ ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

ఈ రంగంలో వచ్చే పెట్టుబడుల ద్వారా గ్రామ స్థాయిలో పెద్ద ఎత్తున మహిళలకు ఉపాధి కల్పించవచ్చని సిఎం అన్నారు. కొత్త పాలసీ ద్వారా వస్త్ర తయారీలో పెట్టుబడులకు రాష్ట్రం ఉత్తమమైన వేదిక అవుతుందని సిఎం అన్నారు.

పాలసీపై డ్రాఫ్ట్ పై సంతృప్తి వ్యక్తం చేసిన సిఎం దీనికి ఆమోదం తలిపారు. రానున్న రోజుల్లో దీన్ని క్యాబినెట్ ముందుకు తీసుకురానున్నారు. టెక్స్ టైల్ పాలసీతో పాటు లెదర్ పాలసీపైనా సీఎం సమీక్ష చేశారు. మరింత కసరత్తు తరువాత లెదర్ పాలసీపై ముందుకు వెళ్లాలని సీఎం సూచించారు.

## కుల గణన @ సామాజిక న్యాయం 3.0

మొదటి పేజీ తరువాయి..

240 సీట్లకు పరిమితం చేశారని సీఎం అన్నారు.

దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల్లో మోదీని ప్రజలు ఓడిస్తున్నారని.. వయనాడ్, నాందేడ్ లోక్‌సభ ఉప ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మహారాష్ట్రలో బీజేపీ కూటమి గెలిస్తే, ఝార?ండ్‌లో కాంగ్రెస్ కూటమి గెలిచిందన్నారు. రాజ్యాంగ రక్షణ ఉద్యమం కేవలం రాహుల్ గాంధీకి పరిమితమైన అంశంగా అనుకోవద్దని, మనమంతా అందులో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

ప్రస్తుత పోరాటం రాజ్యాంగ రక్షకులు... రాజ్యాంగ శత్రువుల మధ్యనే ఉందని గుర్తుంచుకోవాలన్నారు. మహాత్మా గాంధీ పరివార్ రాజ్యంగ రక్షణకు పూనుకుంటే... మోదీజీ పరివార్ అంటే సంఘ్ పరివార్ రాజ్యాంగాని మార్చాలని చూస్తున్నారని సీఎం విమర్శించారు.






## ప్రజాస్వామ్యానికి రాజ్యాంగమే రక్ష

మొదటి పేజీ తరువాయి..

శ్రమించి ఒక గొప్ప రాజ్యాంగాన్ని మనకు అందించిందని గుర్తు చేశారు. అమెరికా, బ్రిటన్, రష్యా, కెనడా, జపాన్ వంటి పలు దేశాల రాజ్యాంగాలను పరిశీలించి వాటిలో ఉత్తమమైన అంశాలను తీసుకుని ఒక గొప్ప రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. రాజ్యాంగ రచనలో నీలం సంజీవరెడ్డి, టంగుటూరి ప్రకాశం పంతులు, ఆచార్య ఎన్జీ రంగా, దుర్గాభాయ్ దేశ్ ముఖ్ వంటి 11 మంది తెలుగువారు కీలకపాత్ర పోషించారన్నారు. అంతేగాక దేశం గర్వించేలా పింగళి వెంకయ్య జాతీయ జెండాను రూపొందించారని సియం ఈ సందర్భంగా గుర్తు చేశారు.

### భవిష్యత్ సవాళ్లకు తగ్గట్టుగా రాజ్యాంగ రచన

భవిష్యత్‌లో ఎదురయ్యే సవాళ్లను ముందుగానే ఊహించి అందుకను గుణంగా తీసుకోవాల్సిన అంశాలను రాజ్యాంగంలో పొందుపరిచారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ముఖ్యంగా సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందరికీ అందాలనేది రాజ్యాంగం యొక్క ప్రధాన లక్ష్యమని అన్నారు. అంబేద్కర్ పేర్కొన్నట్టు రాజ్యాంగం ఎంత గొప్పదైనా దానిని అమలు చేసే వ్యక్తులు చెడ్డవారైతే దానివల్ల సమాజానికి చెడే జరుగుతుందని చెప్పారు. ప్రాథమిక హక్కుల్ని సైతం గతంలో ఎలా కాలరాశారో మనం చూశామని గడిచిన ఐదేళ్ళ పాలనే ఇందుకు నిదర్శనమని సియం పేర్కొన్నారు. అధికారాన్ని దుర్వినియోగం చేయడం కూడా రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుందని తెలిపారు.

### విధ్వంసం నుంచి విముక్తి

రాజ్యాంగం ఇచ్చిన అధికారాన్ని ప్రజల కోసం ఉపయోగించాలి తప్ప వ్యక్తిగత స్వార్ధ ప్రయోజనాలకు వినియోగించకూడదని అన్నారు. గత ఐదేళ్లలో వ్యవస్థలన్నీ విధ్వంసానికి గురయ్యాయని, ఆన్లైన్ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచాల్సిన జీవోలను రహస్యంగా ఉంచారని మరలా మన ప్రభుత్వం పారదర్శకంగా అన్ని జీఓలను ఆన్లైన్లో ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నామని సియం చెప్పారు.

### వందేళ్ల వేడుకల్లో తెలుగువారిదే మొదటి స్థానం

2047 నాటికి మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్ళు పూర్తవుతాయని, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్‌లో భాగంగా ఏపీలో స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రణాళికను రూపొందించామని ముఖ్య మంత్రి అన్నారు. ఆనాటికి తెలుగువారు దేశంలోనూ, ప్రపంచంలోనూ మొదటి స్థానంలో ఉండాలన్నదే తమ లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. అంతేగాక తలసరి ఆదాయంలో ఆంధ్రప్రదేశ్ ని దేశంలోనే మొదటి స్థానంలో నిలుపుతామని చెప్పారు. అదే విధంగా 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను సంపన్న, ఆరోగ్య, సంతోషకర (Wealth, Health, Happy) రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్య ఆశయమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో చివరిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశంలో పాల్గొన్న అందరితో రాజ్యాంగ పీఠిక పఠనం చేయించారు.

కార్యక్రమంలో రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటి శాఖమాత్యులు నారా లోకేష్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడారు. మంత్రులు ఎస్. సవిత, పి. నారాయణ, కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవి కుమార్, బిసి జనార్ధన రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు కృష్ణబాబు, అనంతరాము, ముఖ్య కార్యదర్శులు ముకేష్ కుమార్ మీనా, శశి భూషణ్ కుమార్, హెూం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్, పలువురు కార్యదర్శులు, శాఖాధిపతులు, సచివాలయ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

డిజిటల్ న్యూస్ పేపర్

బుధవారం 27, ఆగస్టు 2023

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com



జనం గుండె చప్పుడు

# మహానాడు

03

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ॥ బుధవారం 27, ఆగస్టు 2023


# డిసెంబర్ 20వ తేదీన రాజ్యసభ ఉప ఎన్నికలు

- డిసెంబర్ 3న నోటిఫికేషన్ విడుదల
- ఏపీలో 3 స్థానాలకు ఉప ఎన్నికలు



**ఢిల్లీ,మహానాడు:**

నాలుగు రాష్ట్రాల్లో 6 రాజ్యసభ ఖాళీలకు ఉప ఎన్నికలు నిర్వహించ నున్నారు. ఏపీ, ఒడిశా, బెంగాల్, హర్యానా రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న రాజ్యసభ స్థానాలకు సంబంధించిన షెడ్యూల్ ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్‌రావు, ఆర్.కృష్ణయ్య రాజీనామాలు చేయడంతో రాజ్యసభ స్థానాలకు ఖాళీలు ఏర్పడ్డాయి. రాజ్యసభ ఉప ఎన్నికలకు డిసెంబరు 3న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. నామినేషన్ల స్వీకరణకు తుది గడువు డిసెంబరు 10. డిసెంబరు 11న నామినేషన్ల పరిశీలన చేపట్టనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబరు 13 తుది గడువు.

డిసెంబరు 20వ తేదీన ఉప ఎన్నికల పోలింగ్. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్ జరగనుండగా, అదే రోజున ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఏపీలో ఖాళీగా ఉన్న 3 రాజ్యసభ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు.

## హాస్టళ్లలో మరణమృదంగాలా? హవ్వ!

- రేవంత్ .. ఎవరిదీ పాపం?
- చిన్నారుల మరణాలన్నీ సర్కారీ హత్యలే
- స్వంత జిల్లా మక్తల్ - మాగనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మళ్లీ ఫుడ్ పాయిజన్.
- ఆస్పత్రికి 30 మంది విద్యార్థులను తరలింపు
- ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 48 మంది ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థుల మరణం
- రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ హైదరాబాద్ ఇన్చార్జి డాక్టర్ దాసోజు శ్రవణ్ ఫైర్



**హైదరాబాద్,మహానాడు:**

రేవంత్‌రెడ్డి పాలన హాస్టల్ పిల్లలకు శాపంగా మారిందని బీఆర్ఎస్ హైదరాబాద్ ఇన్చార్జి డాక్టర్ దాసోజు శ్రవణ్ విరుచుకుపడ్డారు. హాస్టళ్లలో మరణమృదంగాలు వినిపిస్తుంటే సీఎం రేవంత్ ఢిల్లీలో చక్కర్లు కొడుతున్నా రని, ఎక్స్ వేదికగా దుయ్యబట్టారు. విద్యాశాఖకు మంత్రి లేకపోవడం, పూర్తిస్థాయి ప్రత్యేక కార్యదర్శిని నియమించకపోవడం హాస్టల్ పిల్లలకు శాపంగా పరిణమించిందని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి నిరంకుశ పాలనలో ఇప్పటివరకూ 48 మంది హాస్టల్ పిల్లలు తలలు వాల్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభం శుభం తెలియని చిన్నారుల మరణాలన్నీ సర్కారీ హత్యలేనని స్పష్టం చేశారు. దాసోజు శ్రవణ్ ఇంకా ఏమన్నారంటే.. ముఖ్యమంత్రి ఉరఫ్ విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం, అసమర్ధత కారణంగా తన స్వంత జిల్లాలో తాజాగా మక్తల్ - మాగనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మళ్లీ ఫుడ్ పాయిజన్.

మధ్యాహ్న భోజనం తిని పలువురు విద్యార్థులకు వాంతులు తల, కడుపు నొప్పితో విలవిలలాడిన విద్యార్థులు. మక్తల్ ఆస్పత్రికి 30 మంది విద్యార్థులను తరలింపు ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 48 మంది ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థుల మరణం. తల్లితండ్రులకు కడుపుకోత.. ఎవరిదీ పాపం? ప్రత్యేక విద్యాశాఖ మంత్రి, పూర్తి బాధ్యతలతో ప్రత్యేక ప్రిన్సిపల్ సెక్రటరీని నియమించకుండా రేవంత్ రెడ్డి నిరంకుశ పరిపాలన కొనసాగిస్తున్నాడు.

ఇంత జరుగుతున్నా ముఖ్యమంత్రి ఢిల్లీలో బిజీ..కనీస రివ్యూ లేదు. ప్రిన్సిపల్ సెక్రటరీ హైదరాబాద్ లో బిజీ. మొత్తం మీద బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల జీవితాలతో తమ నిర్లక్ష్యంతో, అసమర్ధతతో చెలగాటం ఆడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరనేరానికి పాల్పడుతున్నారు..వీరిద్దరూ ప్రజాకోర్టులో శిక్షార్హులు!

# జర్నలిస్టులపై మీకెందుకంత కక్ష?

- డబ్బులు చెల్లించి కొనుక్కున్నా ఇండ్ల స్థలాలు రాకుండా చేస్తారా?
- సుప్రీం తీర్పుకు ముమ్మాటికీ బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలకులే కారణం
- జర్నలిస్టుల నోటికాడ ముద్దను లాగేస్తారా?
- సుప్రీం తీర్పు బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలకుల నిర్లక్ష్య ఫలితమే
- డబ్బులు చెల్లించినా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా 17 ఏళ్లు జాప్యం చేస్తారా?
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**హైదరాబాద్,మహానాడు:**

జేఎన్జే జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి కేటాయించిన ఇండ్ల స్థలాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పును వెలువరించడం అత్యంత బాధా కరం. అత్యున్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పును గౌరవించా ల్సిందే. అయితే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు దక్కకపోవడానికి పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ పాలకులే ప్రధాన కారణం. 17 ఏళ్ల క్రితం పుస్తెలు తాకట్టు పెట్టి, అప్పు చేసి ఒక్కో జర్నలిస్టు రూ.2 లక్షల చొప్పున రూ.12 కోట్లు పోగు చేసి ప్రభుత్వానికి చెల్లించి జేఎన్జే హౌజింగ్ సొసైటీ పేరుతో స్థలాలు దక్కించుకున్నారు.

నాటి నుండి నేటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఏదో ఒకసాకు చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు చేతికి అందించకుండా తీవ్రమైన అన్యాయం చేశాయి. కేసీఆర్ పాలనలో జర్నలిస్టుల బతుకులు మరీ దుర్భరం. ఇండ్ల స్థలాలడిగితే లాఠీలతో కొట్టించారు. ప్రశ్నించే జర్నలిస్టులను వృత్తిలో కొనసాగ కుండా అడుగడుగునా అవమానించిన ఘటనలు కోకొల్లలు.

నేటి సుప్రీంకోర్టు తీర్పు బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలకుల నిర్వాక, నిర్లక్ష్య ఫలితమే. ఈ రెండు పార్టీలు జర్నలిస్టులను రోడ్డు పాల్జేయడమే కాకుండా చేతికొస్తుందని వేయికళ్లతో ఎదురు చూసిన ఇండ్ల స్థలాలను చేతికి అందకుండా చేశాయి. జర్నలిస్టుల నోటికాడ ముద్దను లాగేసుకున్నాయి. సుప్రీంకోర్టు తీర్పుతో జర్నలిస్టు కుటుంబాల బాధ వర్ణణాతీతం. అసలు జర్నలిస్టుల చేసిన తప్పేమిటి? ఈ రెండు పార్టీలకు జర్నలిస్టులపై ఎందుకంత కక్ష? పైసాపైసా కూడబెట్టి డబ్బులు చెల్లించినా ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా 17 ఏళ్లు జాప్యం చేస్తారా?

నేటి సమాజంలో జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివి. చాలీచాలని జీతాలతో బతుకీడుస్తున్నారు. అయినా తమ వార్తలతో నిరంతరం సమాజాన్ని చైతన్యవంతం చేసేందుకు అహర్నిశలు తపన పడతున్నారు. ప్రభుత్వం వాళ్లకు కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా అన్యాయం చేస్తోంది. వాళ్లకు హెల్త్ కార్డులు కూడా పనిచేయడం లేదు.

ఉండటానికి ఇండ్లు లేక అద్దె కట్టలేక, పిల్లలు ఫీజులు కూడా చెల్లించే స్థోమత లేక తీవ్రమైన ఆర్ధిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడు తున్నారు. ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా కుటుంబం కంటే సమాజాన్ని చైతన్యవంతం చేయడమే ప్రధానమని నమ్మి జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్నారు. ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూసి ఎంతోమంది జర్నలిస్టులు అసువులు బాశారు. జర్నలిస్టులను ఆదుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తీవ్రంగా విఫలమైనాయి.

ఇకనైనా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో క్రుషి చేయాలి. సుప్రీంకోర్టు తీర్పు బాధాకరమే అయినప్పటికీ ప్రభుత్వం తనకున్న విచక్షణ అధికారాలను ఉపయోగించి జర్నలిస్టులకు ఇండ్లను కేటాయించాలి. అట్లాగే గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో ఇండ్లులేని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలను వెంటనే మంజూరు చేయాలి. ఈ విషయంలో ప్రభుత్వానికి భారతీయ జనతా పార్టీ పక్షాన పూర్తిగా సహకరించేందుకు సిద్ధం.

అట్లాకాకుండా ఇండ్ల స్థలాలివ్వకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తే బీజేపీ చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. జర్నలిస్టులతో కలిసి మహోద్యమానికి కార్యాచరణ రూపొందిస్తాం.

బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్ కు పట్టిస్తాం. అదే సమయంలో జర్నలిస్టులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. బీజేపీ అధికారంలోకి వచ్చాక హైదరాబాద్ లోని జేఎన్జే హౌసింగ్ సొసైటీ జర్నలిస్టులతోపాటు రాష్ట్రంలోని అర్హులైన విలేకరులందరికీ ఇండ్లను కేటాయిస్తాం.

# రేవంత్ రెడ్డి పాలన పిచ్చోడి చేతిలో రాయి అన్నట్లుగా ఉంది

- కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదు.
- ఏడాది పాలనలో రేవంత్ రెడ్డి తిన్నన్ని తిట్లు ఏ పాలకుడు తిని ఉండడు.
- తెలంగాణ భవన్ ఏర్పాటు చేసిన హైదరాబాద్ జిల్లాలో జరిగే దీక్ష దివాస్ సన్నాహక సమావేశంలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- దీక్షా దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా పార్టీ నేతలకు పిలుపు



**హైదరాబాద్,మహానాడు:**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ వర్గం కూడా సంతోషంగా లేదని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రేవంత్ రెడ్డి పాలన పిచ్చోడి చేతిలో రాయి మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఏడాది పాలనలో ప్రజలతో ఇన్ని తిట్లు తిన్న పాలకులు గతంలో ఎవ్వరూ లేరని చెప్పారు. ఈ నెల 29 నిర్వహించనున్న దీక్షా దివస్ కార్యక్రమానికి సంబంధించి హైదరాబాద్ జిల్లా సన్నాహక సమావేశాన్నితెలంగాణ భవన్ లో నిర్వహించారు.

ఈ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్...కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ పరిధిలో కాంగ్రెస్ కు ఒక్క సీటు కూడా ఇవ్వని నగర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. రేవంత్ రెడ్డి ఎత్తైన కుర్చీలో కూర్చొని గొప్ప మనిషిని కావాలని భావిస్తున్నాడని....కానీ కేసీఆర్ లా ప్రజలకు మంచి చేసినప్పుడు మాత్రమే వారి గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకోగలమని గుర్తించటం లేదన్నారు. మూసీ, హైడ్రా, ఆటో డ్రైవర్లు ఇలా నగర ప్రజలపై పగ పెంచుకోని కాంగ్రెస్ సర్కార్ వారిని వేధిస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వం పెడుతున్న బాధలను చెప్పుకునేందుకు ప్రజలు తెలంగాణ భవన్‌కు వస్తున్నారని... తెలంగాణ భవన్ జనతా గ్యారేజ్ గా మారిందన్నారు.

### ఎప్పుడు ఎన్నికలు వచ్చిన మనమే గెలుస్తాం.

కాంగ్రెస్ తప్పుడు హామీలను నమ్మి మోస పోయామని ప్రజలు ఇప్పుడు బాధపడుతున్నా రన్నారు. వెలుగు విలువ చీకటి ఉన్నప్పుడే తెలుస్తుందని...కేసీఆర్ గారిని పోగొట్టుకున్నామని ప్రజలంతా ఆవేదనలో ఉన్నారని కేటీఆర్ అన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చిన బీఆర్ఎస్ అఖండ మెజార్టీ గెలవటం ఖాయమని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మంత్రి పదవులు, ఇతర పదవులు అనుభవించిన వారు పార్టీ మారినప్పటికీ కార్యకర్తలు మాత్రం బీఆర్ఎస్ కు కొండంత అండగా ఉన్నారని చెప్పారు. కష్ట సమయంలోనే ఎవరు మనవారు, ఎవరు బయట వాళ్లు అనేది తెలుస్తుందని చెప్పారు.

### హైదరాబాద్‌ను నాలుగు ముక్కలు చేసే కుట్ర

ఓఆర్ఆర్ లోపల ఉన్న హైదరాబాద్ ని మూడు లేదా నాలుగు ముక్కలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నాడని కేటీఆర్ ఆరోపించారు. హైదరాబాద్ ఇమేజ్ ను డ్యామేజ్ చేసే కుట్రలో బీజేపీకి కూడా భాగం ఉందన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటై ఎంపీ ఎన్నికల్లో చెరి ఎనిమిది సీట్లు వచ్చేలా ప్లాన్ చేసుకున్నారని కేటీఆర్ అన్నారు. కానీ బీజేపీకి బీఆర్ఎస్ బీ టీమ్ అంటూ తప్పుడు ప్రచారం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

హైదరాబాద్‌లో హైడ్రా కూల్చివేతలు మొదలు పెట్టగానే... ముందుగా ప్రభుత్వానికి మద్దతిచ్చింది బీజేపీ నేతలు రఘునందన్, బండి సంజయ్ లేనని కేటీఆర్ గుర్తు చేశారు. ఈ రెండు పార్టీల చీకటి దోస్తానాను ప్రజలు గమనిస్తున్నారన్నారు. బీజేపీకి, కాంగ్రెస్ అధిష్టానానికి రేవంత్ రెడ్డి డబ్బుల మూటలు పంపిస్తున్నారని కేటీఆర్ విమర్శలు చేశారు. బీజేపీతో కలవాల్సిన అవసరం బీఆర్ఎస్ కు లేనే లేదని తేల్చిచెప్పారు.

### ఏ వర్గం సంతోషంగా లేదు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఏ వర్గం సంతోషంగా లేదని కేటీఆర్ అన్నారు. రైతులు, నేతన్నలు, ఆటో డ్రైవర్లు, మహిళలు, వృద్ధులు, ఉద్యోగులు, విద్యా ర్థులు, నిరుద్యోగులు, గురుకులాల్లో విద్యార్థులు, రిటైర్డ్ ఉద్యోగులు ఇలా ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను పార్టీ శ్రేణులను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. నిత్యం జనంలో ఉండి ప్రజల కష్టాల్లో తోడు ఉండే వారందరికీ అవకాశాలు లభిస్తాయని కేటీఆర్ చెప్పారు.

దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతంగా చేయాలని పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా కేటీఆర్ పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్, మాగంటి గోపినాథ్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, ఎమ్మెల్సీ మధుసూదనా చారి, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య సహా బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

## విద్యార్థులు మరణిస్తున్నా ప్రభుత్వంలో చలనం ఉండదా ?

- మాగనూరు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిని అస్వస్థతకు గురైన విద్యార్థుల సంఘటనపై మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**హైదరాబాద్,మహానాడు:**

20 రోజులకు పైగా చికిత్స పొందుతూ నిన్ననే గురుకుల విద్యార్థిని శైలజ మరణిం చింది. మళ్లీ ఉమ్మడి పాలమూరు జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్. ఆసుపత్రిలో చేరిన 30కి పైగా విద్యార్థులు. ప్రభుత్వ పర్యవేక్షణ లోపమే సమస్యలకు కారణం.

ఏడాది కావస్తున్నా విద్యా శాఖ, హోంశాఖ, మున్సిపల్ శాఖమంత్రుల నియామకానికి దిక్కు లేదు. మంత్రి లేక దారితప్పిన గురుకుల విద్యావ్యవస్థ .. ప్రభుత్వంలోని అనేక శాఖల మీద పర్యవేక్షణ లేకపోవడం మూలంగానే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయి. గురుకులాల్లో జరుగుతున్న సంఘటనలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఆసుపత్రి పాలైన విద్యార్థులకు నాణ్యమైన చికిత్స అందించాలి.





# ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీరు అందించేందుకు సహకరించండి

- జల్ జీవన్ మిషన్ కార్యక్రమ స్ఫూర్తిని విజయవంతంగా అమలు చేస్తాము
- కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సి.ఆర్.పాటిల్‌తో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమావేశం

**ఢిల్లీ,మహానాడు:**

జల జీవన్ మిషన్ (జె.జె.ఎం.) యొక్క నిజమైన స్ఫూర్తిని సాధించాలంటే... బోరు బావులపై ఎక్కువగా ఆధారపడకుండా.. దీర్ఘకాలిక, నిలకడతో ఉన్న వనరుల నుంచి నీటిని సేకరించడం చాలా కీలకం. ఆ దిశగా ఆంధ్ర ప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్. శాఖల మంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు.

మంగళవారం ఢిల్లీలోని కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సి.ఆర్.పాటిల్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జె.జె.ఎం. అమలుపై చర్చించారు. ‘2019-2024 మధ్య అందించిన కనెక్షన్లలో కుళాయిల సామర్థ్యం, నీటి నాణ్యత అంశంలో ఇటీవల చేసిన సర్వే ద్వారా పలు సమస్యలను గుర్తించామ’ని కేంద్ర మంత్రికి తెలిపారు.

సర్వే ఫలితాల ప్రకారం 29.79 లక్షల కుటుంబాలకు ట్యాప్ కనెక్షన్లు అందలేదనీ, అలాగే 2.27 లక్షల పంపులు పని చేయడం లేదని. మరో 0.24 లక్షల ట్యాపులు అవసరమైన స్థాయిలో నీటిని సరపరాచేయడం లేదని వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నీటి సరఫరా, తగినంత మేర సరఫరా (ప్రతి వ్యక్తికి రోజుకి 55 లీటర్లు), నాణ్యమైన నీటిని అందించాలన్న లక్ష్యాలను ఇంకా సాధించలేదని సర్వే ద్వారా తేలిందని చెప్పారు.

కూటమి ప్రభుత్వం జె.జె.ఎం. స్ఫూర్తిని, లక్ష్యాలను విజయవంతంగా అమలు చేసేందుకు సన్నద్ధంగా ఉందని, ఇందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం ఎంతైనా అవసరమని సి.ఆర్.పాటిల్ ని ఉప ముఖ్యమంత్రివర్యులు కోరారు. ‘ప్రాథమిక అంచనాల ప్రకారం.. రాష్ట్రంలోని అన్ని గ్రామీణ గృహాలకు సురక్షితమైన.. తాగునీటిని సజావుగా అందించేందుకు అవసరమైన నిధులను సమకూర్చడంలో కేంద్రం సానుకూలంగా సహకరించాల’ని పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు. జె.జె.ఎం. పథకం లక్ష్యం పూర్తి స్థాయిలో అమలుచేయడం ద్వారా.. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది గ్రామీణ ప్రజలకి నాణ్యమైన జీవన ప్రమాణాలను అందించగలమని వివరించారు.





# కల్లాల్లో ఉన్న ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేయాలి

- 4,50,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు.
- 1100 కోట్ల రూపాయిలు ఈరోజు తో మైలురాయి దాటాము..
- రైతుకు గోనసంచెలు, ట్రాన్స్పోర్ట్ ఇబ్బందులు లేకుండా చూడాలి
- రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- రైతు సేవా కేంద్రాలను పరిశీలించిన పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**కంకిపాడు,మహానాడు:**

కృష్ణా జిల్లా కంకిపాడు మండలం లో పునాదిపాడు, కోలవెన్ను రైతు సేవా కేంద్రాలను ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహారం, పౌరసరఫరాల శాఖ మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులతో కలిసి పరిశీలించారు.

ధాన్యం కొనుగోలు విషయంలో గత సంవత్సరంతో పోల్చుకుంటే కనీ విని ఎరుగని ఈ సంవత్సరంలో నాలుగు లక్షల 50 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయడం పూర్తయింది. వర్షాలు తుఫాను వచ్చే పరిస్థితిలు కనపడటం వల్ల రైతులు ఆవేదన చెందుతున్న సందర్భంలో మిల్లుల వద్దకు హడావిడిగా తరలించే ప్రయత్నంలో గోతాలు గాని లారీ ట్రాన్స్పోర్ట్ కానివ్వండి ఈ సమస్యలు అధిగమించడానికి అధికారులకు కొన్ని సూచనలు ఇవ్వటం జరిగింది. కచ్చితంగా రైతుకు ప్రాధాన్యమిచ్చి వారి కోరిన విధంగా వారికి అందుబాటులో దగ్గరలో ఉన్న మిల్లులకు తీసుకువెళ్లే వెసులుబాటు కల్పించాం.

అదే విధంగా స్థానికంగా సమస్యలు ఉన్నప్పుడు స్పందించడానికి పౌరసరఫరాల శాఖ నుండి రెవిన్యూ సిబ్బంది అదే విధంగా అందుబాటులో ఉన్న ప్రభుత్వ యంత్రాంగంలో ఉన్న ప్రతి ఒక్కరు వ్యవసాయ శాఖతో సహా రైతులకు అందుబాటులో ఉండే విధంగా ముఖ్యమంత్రి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

కృష్ణాజిల్లా, ఎన్టీఆర్ జిల్లా ఎక్కడైతే ధాన్యం కొనుగోలు చేస్తున్నామో వారికి ఎక్కడ ఇబ్బంది కలగకుండా 24 నుంచి 48 గంటల్లోపే కల్లాల దగ్గర ఉన్న ధాన్యం మిల్లుల వద్దకు తీసుకెళ్లే ఏర్పాట్లు చేయడానికి యంత్రాంగం సిద్ధంగా ఉంది.

ధాన్యం కొనుగోలు విషయంలో మొట్టమొదటిసారి 1100 కోట్ల రూపాయలు ఈరోజు తో మైలురాయి దాటాము .అందులో 93% 24 గంటల్లోపే ధాన్యం కొనుగోలు అవ్వగానే 24 గంటల్లోపు రైతు ఖాతాల్లో జమ అయ్యేవిధంగా ఏర్పాటు చేసి కొన్ని సంస్కరణలను తీసుకొచ్చాం.

ఇంకా చేయాల్సింది చాలా ఉంది. మన రాష్ట్రంలో అనేకమంది కౌలు రైతులు కాబట్టి వారికి నష్టం కలగకుండా చూసే బాధ్యత మాపై ఉంది.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో అదేవిధంగా కౌలు రైతుల విషయంలో పవన్ కళ్యాణ్ రాష్ట్రవ్యాప్తంగా చేసిన కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకుని తప్పకుండా ప్రతి రైతుని ఆదుకునే విధంగా ప్రతి ఎకరాను కష్టపడి పండించారో ఆ ధాన్యం కొనుగోలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్ధంగా ఉంది అన్నారు.

అనంతరం కంకిపాడు మండలం దావులూరు గ్రామంలోని బాలాజీ రైస్ మిల్ మంత్రి సందర్శించారు. అక్కడ రైతు సమస్యలను విన్న మంత్రి... రైస్ మిల్ యజమానులు రైతులకు సహకరించాలన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

4

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 27, ఆగస్టు 2023 ||

## సమాజ హితమే జర్నలిస్టుల ప్రధాన లక్ష్యం కావాలి

- మీడియా సోదరుల సంక్షేమం కోసం కృషిచేస్తా
- మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గారు వెల్లడి.




**ఇబ్రహీంపట్నం,మహానాడు:** సమాజ హితమే జర్నలిస్టుల ప్రధాన లక్ష్యం కావాలని, మీడియా సోదరుల సంక్షేమం కోసం కృషి చేస్తానని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నంలో ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఏపీఎంపిఏ) మైలవరం నియోజకవర్గ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పాత్రికేయుల సేవలు ఎనలేనివన్నారు. జర్న లిస్టులు మీడియా రంగం విలువలను రక్షించాలన్నారు. గౌరవాన్ని మరింత పెంచాలన్నారు. పత్రికా రంగం కాలక్రమంలో ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియాగా రూపాంతరం చెందిందన్నారు.




## భారత్‌కు అమెరికా ఎన్ని పురాతన వస్తువులు

**న్యూఢిల్లీ,మహానాడు:** ప్రధాని మోడీ ఇటీవల అమెరికా పర్యటన సందర్భంగా అమెరికా అధికారులు అధికారికంగా 297 పురాతన, విలువైన వస్తువులను భారత్‌కు అందజేశారు. ప్రధాని మోడీ అమెరికా సందర్శనకు వెళ్లినప్పుడు 2021లో 157, 2023లో 105 పురాతన వస్తువులు భారత్‌కు తిరిగి వచ్చాయి. వీటిలో తూర్పు భారతంలోని టెర్రకోట బొమ్మలు, కళాకృతులు, ఇతర ప్రాంతాల్లోని రాతి, లోహ, కలప, ఐవరీ శిల్పాలు ఉన్నాయి.





**అమరావతి,మహానాడు:** అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ వేదికగా వెల్లడించారు. పార్లమెంట్ లోని అమిత్ షా కార్యాలయంలో ఆయనను కలిశానని, ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ పదవికి ఎన్డీయే అభ్యర్థిగా తనను నామినేట్ చేసినందుకు అమిత్ షాకు కృతజ్ఞతలు తెలియజేశానని రఘురామ తెలిపారు. కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను కూడా రఘురామకృష్ణరాజు కలిశారు.

## పిఠాపురంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి అవసరం

- నాలుగు ముఖ్యమైన రైళ్లకు పిఠాపురంలో హాల్ట్ మంజూరు చేయండి
- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భేటీ

**ఢిల్లీ,మహానాడు:** పిఠాపురం మున్సిపాలిటీ పరిధిలో సామర్లకోట – ఉప్పాడ రోడ్డులో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం అవసరం ఉందని, సత్వరమే ఈ ఆర్వోబీని మంజూరు చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి రాష్ట్ర ఉప



ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఢిల్లీలో అశ్విని వైష్ణవ్ తో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ పలు రైల్వే ప్రాజెక్టులు, ప్రజల అవసరాల గురించి చర్చించారు.

'పిఠాపురం పట్టణ పరిధిలోని V-V సెక్షన్‌లో, సామర్లకోట–ఉప్పాడ రోడ్డులో రైల్వే కి.మీ 640/30–32 వద్ద లెవెల్ క్రాసింగ్ నంబర్ 431కి బదులుగా ఆర్‌ఓబీ అవసరమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. నిరంతరంగా ఉండే ట్రాఫిక్ రద్దీని పరిష్కరించడానికి, ఆ ప్రాంతంలో రోడ్ కనెక్టివిటీని మెరుగుపరచడానికి ఈ మౌలిక సదుపాయాల కల్పన చాలా అవసరం. ఈ ప్రాజెక్టును ప్రధానమంత్రి 'గతి శక్తి' కార్యక్రమం ద్వారా మంజూరు చేయాల'ని కోరారు. అదే విధంగా పిఠాపురంలోని శ్రీపాద వల్లభ స్వామి దేవాలయానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం నాలుగు ముఖ్యమైన రైళ్ళకు పిఠాపురం రైల్వే స్టేషన్లో హాల్ట్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. నాందేడ్ – సంబల్పూర్ నాగావళి ఎక్స్ ప్రెస్, నాందేడ్ – విశాఖపట్నం సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్, విశాఖపట్నం– సాయి నగర్ షిర్డీ ఎక్స్ ప్రెస్, ఏపీ ఎక్స్ ప్రెస్ (విశాఖపట్నం – న్యూఢిల్లీ)కి పిఠాపురంలో హాల్ట్ అవసరమని తెలిపారు.

ఈ సందర్భంగా – లాతూరు ప్రజలు చేసిన విన్నపాన్ని రైల్వే శాఖ మంత్రి ముందు ఉంచారు. లాతూరు నుంచి తిరుపతికి రైలు ఏర్పాటు చేయాలని కోరిన విషయాన్ని తెలుపుతూ ఈ ప్రతిపాదనపై పరిశీలన చేయాలని కోరారు.

## రాజ్యాంగం అంబేద్కర్ అందించిన గొప్పవరం

- ఎమ్మెల్యే గళ్లా మాధవి

**గుంటూరు, మహానాడు:** భారత రాజ్యాంగం దేశ ప్రజలకు అంబేద్కర్ అందించిన గొప్పవరమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. మంగళవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా గుంటూరులో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. లాడ్జ్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవిస్తామని ప్రమాణం చేశారు. అంబేద్కర్ విగ్రహం నుంచి ఎన్టీఆర్ స్టేడియం వరకూ ర్యాలీని ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించి, ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం గుంటూరు పశ్చిమ




నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి ఎస్సీ సెల్ నేతలు, కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# రేవంత్ ఎల్-3 సీఎం

- అన్నీ లంగా, లఫంగా, లుచ్చా మాటలే
- కేసీఆర్ ' దీక్షాదివస్ ' ప్రజల బ్రహ్మాస్త్రం
- ప్రాణాలకు తెగించి తెలంగాణ సాధించిన నేత కేసీఆర్
- ఆయన పదేళ్ళ పాలన ఒక స్వర్ణ యుగం
- ఇప్పుడు కాంగ్రెస్ పాలన మరో రాతియుగం
- సీఎం రేవంత్ ది బూతులనోరు.. అబద్ధాల కోరు
- కాంగ్రెస్ కొమ్ముగాస్తున్న పోలీసులు
- వారి పేర్లను పింక్ బుక్ లో ఎక్కిస్తు న్నాం
- వచ్చేది మళ్లీ కేసీఆర్ సర్కారే
- అందరి లెక్కలు తేలుస్తాం
- 'దీక్షాదివస్' సన్నాహక సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి

**నిజామాబాద్,మహానాడు:**

రేవంత్ రెడ్డి ఎల్–3సీఎం. లంగా,లఫంగా, లుచ్చా మాటలతో తెలంగాణను ముంచిండు. రైతు బంధు కాంగ్రెస్ రాబందుల పాలయింది. కాంగ్రెస్ రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి రైతులకు టోపీ పెట్టింది. పెన్షన్లు పెరుగుడు దేవుడెరుగు ఉన్న పెన్షన్లకే మంగళం పాడిండు. పెన్షన్లు ఇవ్వకుండా అవ్వాతాతల, అక్కాచెల్లెళ్ల, విధివంచితుల కడుపు కొట్టిన ఘనుడు రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ నికృష్ట పాలనతో ఏడాదిలోనే అన్నివర్గాల ప్రజల్లో తీవ్ర అసహనం కనిపిస్తోంది.సొంత నియోజకవర్గం కొడంగల్ లోనే రేవంత్ రెడ్డి పై ప్రజలు తిరగబడుతుండ్రు.

నాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేపట్టిన కేసీఆర్ 'దీక్షదివస్' చారిత్రక ఘట్టం ప్రజల చేతిలో తిరుగులేని బ్రహ్మాస్త్రమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. ఈనెల 29 తేదీన చేపట్టనున్న దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ముఖ్య నాయకుల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాణాలకు తెగించి తెలంగాణ సాధించిన నేత కేసీఆర్ అని అభివర్ణించారు. నాడు తెలంగాణ ద్రోహులను తరిమికొట్టింది ఈ బ్రహ్మాస్త్రమే. నేడు మళ్లీ చిట్టినాయుడి ముసుగులో ఉన్న ద్రోహులను తరిమికొట్టేది ఈ బ్రహ్మాస్త్రమే అని ఆయన అన్నారు

నాడు తెలంగాణ సాధనలో కేసీఆర్ దీక్షా దివస్ చెరగని సంతకమయితే.. నేడు అనుముల రేవంత్ రెడ్డిది అంతులేని అవినీతి సంతకమన్నారు. ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను భుజానికెత్తుకొని ఏప్రిల్ 27, 2001 నాడు గులాబీ జెండాను ఎగరవేసిన కేసీఆర్ స్వరాష్ట్ర సాధనకు కర్మ,కర్త,క్రియ అని ఆయన అభివర్ణించారు.

కేసీఆర్ చచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో నవంబర్ 29, 2009న కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిందన్నారు. మళ్లీ ఈరోజు అవే పరిస్థితులు కనిపిస్తున్నాయని జీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.అవే నిర్బంధాలు, అవే అణచివేతలు, అవే దుర్భర పరిస్థితుల నేపథ్యం




కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కనిపిస్తు న్నాయన్నారు.

కేసీఆర్ పదేళ్ళ పాలన ఒక స్వర్ణ యుగం. ఇప్పుడు కాంగ్రెస్ పాలన మరో రాతియుగం అని ఆయన మండిపడ్డారు. సీఎం రేవంత్ ది బూతులనోరు. ఆయనొక అబద్ధాల కోరు అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే తెలంగాణకు మళ్లీ అదే అంధకారం వచ్చింది. చిట్టినాయుడి చిల్లర పాలనలో సంపన్న వర్గాల నుంచి అట్టడుగు వర్గాల వరకు అందరూ బాధపడు తున్నారు.

కేసీఆర్ పదేళ్ల పాలనలో పాడి పంటలతో పచ్చబారిన తెలంగాణ గడ్డ నేడు కాంగ్రెస్ ఏడాది పాలనలో మళ్లీ ఎండి పోయింది. కాంగ్రెస్ కాలకేయుల చేతిలో ప్రజలు దగా పడ్డరు. రేవంత్ రెడ్డి కి దమ్ముంటే ప్రజలకు సమాధానమివ్వాలి. 2లక్షల రుణమాఫీని ఇంకా ఎందుకు పూర్తి చేయలేదు?. రైతులు, కౌలు రైతులకు ఇస్తామన్న రూ.15వేల భరోసా ఎందుకు ఇవ్వడంలేదు?. ఉపాధి హామీ రైతు కూలీలకు ఏడాదికి ఇస్తాన్న 12వేలు ఎందుకు ఇవ్వలేదు? పది రకాల పంటలకు ఇస్తామన్న బోనస్ ఏమైంది?.మీ ఏడాది పాలన అంత బాగుంటే అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలియజేసే దుస్థితి ఎందుకు వచ్చింది?.

వద్దురో నాయనా ఈ దగాకోరు కాంగ్రెస్ పాలన అంటూ ప్రజలు ఎందుకు భగ్గుమంటున్నారు?.

పురుగుల భోజనం తినలేమని గురుకుల పిల్లలు ఎందుకు వీధిన పడ్డారు?.48మంది విద్యార్థుల మృతిపై ఏం చెబుతారు?. స్కాలర్ షిప్పుల కోసం విద్యార్థులు ఎందుకు పోరాడుతున్నారు?.

ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఎందుకు రోడ్లమీదు కొస్తున్నారు? రుణమాఫీ, రైతు బంధు కోసం రైతన్నలు ఎందుకు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు?.జీతాల కోసం ఆశాలు, అంగన్ వాడీలు ఎందుకు ఉద్యమిస్తున్నారు?.

డీఏ, పీఆర్సీ కోసం ప్రభుత్వ ఉద్యోగులు ఎందుకు ఆందోళన చెందుతున్నారు?. నిధులు విడుదల చేయాలంటూ గ్రామ పంచాయతీ సిబ్బంది ఎందుకు నీ పోలీసులతో లాఠీ దెబ్బలు తింటున్నారు?.

ఫార్మా కంపెనీలను వ్యతిరేకిస్తూ పల్లె ప్రజలు ఎందుకు తిరగబడు తున్నారు?. ఇండ్లు కూలగొట్టొద్దని హైడ్రా బాధితులు ఎందుకు మర్ల బడుతున్నారు?.

మూసీ పరివాహక నివాసితులు కాంగ్రెస్ పాలనపై ఎందుకు శాపనార్థాలు పెడుతున్నారు?. సమస్యలు పరిష్కరించాలంటూ పోలీసులు ఎందుకు రోడ్లు ఎక్కారు?. కల్యాణ లక్ష్మీ పథకాన్ని ఎందుకు కాలదోషం పట్టించావు?. మహాలక్ష్మి పథకానికి ఎందుకు చెదపడుతోంది?.

నువ్వు ఘనంగా చెప్పిన నిరుద్యోగ భృతి ఏమైంది?. ఇలా నువ్వు మోసం చేయని ప్రజలెవరయినా ఉన్నారా?.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలపై ఆరాచకాలు పెరిగాయి. బీఆర్ఎస్ శ్రేణులపై దాడులు చేస్తున్నారు. నన్ను కూడా వేధిస్తున్నారు. పోలీసులు అరాచక శక్తులకు కొమ్ము కాస్తున్నారు. అందరి పేర్లు పింక్ బుక్ లో ఎక్కిస్తున్నాం. వచ్చేది మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే.

అందరి లెక్కలు తేలుస్తాం అని ఆయన హెచ్చరిం చారు. పోవాలి కాంగ్రెస్.. మళ్లీ రావాలి కేసీఆర్ అంటూ దీక్షదివస్ స్ఫూర్తితో పోరాడుదాం.కాంగ్రెస్ సర్కార్ ను తరిమికొడదాం అని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో దీక్షా దీవాస్ జిల్లా ఇంఛార్జ్ ఫారుక్ హుస్సేన్,మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు బిగాల గణేష్ గుప్తా, బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్సీ వి.జి గౌడ్, మాజీ జడ్పి ఛైర్మన్ విఠల్ రావు, సీనియర్ నాయకులు రాజారాం యాదవ్, రాంకిషన్ రావు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిసెంబర్ 6,7,8 తేదీల్లో
# విజయవాడలో కృష్ణవేణి సంగీత నీరాజనం

- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,మహానాడు:**

కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ, సంగీత నాటక అకాడమీ, ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక, పర్యాటక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న "కృష్ణవేణి సంగీత నీరాజన" కార్యక్రమానికి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుని ఆహ్వానించిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్,కేంద్ర పర్యాటక శాఖ అధికారులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్ర, సంగీతం, సంస్కృతిని విశ్వవ్యాప్తం చేసేలా డిసెంబర్ 6,7,8 తేదీల్లో విజయవాడ లో కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమం నిర్వహించనున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. మంగళవారం మధ్యాహ్నం సచివాలయం మొదటి బ్లాక్ లోని ముఖ్యమంత్రి ఛాంబర్ లో



సీఎం చంద్రబాబు నాయుడుని కేంద్ర పర్యాటక శాఖ అధికారులు, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ మర్యాదపూర్వకంగా కలిసి భేటీ అయ్యారు.

కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ, సంగీత్ నాటక అకాడమీ,ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక, పర్యాటక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్న "కృష్ణవేణి సంగీత నీరాజన" కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, కేంద్ర పర్యాటక శాఖ, సంగీత నాటక అకాడమీ అధికారులు ఆహ్వానించారు. కార్యక్రమంలో భాగంగా ఆంధ్రుల సాంస్కృతిక వైభవం, వారసత్వం, సంప్రదాయాలతో పాటు రాష్ట్ర లో ప్రఖ్యాతి పొందిన వంటకాలు, హస్త కళలు , చేనేత వస్త్రాలు, ప్రాచుర్యంలో లేని ప్రాంతాలకు ప్రచారం కల్పించనున్నారు. కర్ణాటక సంగీత ప్రదర్శనలతో పాటు పలు రకాల ప్రదర్శనలు ఉండనున్నాయి.

ఈ సందర్భంగా భేటీలో ప్రతి ఏటా తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పేలా నిర్వహిస్తోన్న కృష్ణవేణి సంగీత నీరాజన కార్యక్రమంపై చర్చతో పాటు రాష్ట్ర పర్యాటకాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ప్రధానంగా ఎకో, టెంపుల్, క్రూయిజ్, అడ్వెంచర్, రీజినల్, వెల్ నెస్ టూరిజం, సర్క్యూట్ ల ఏర్పాటుపై చర్చ జరిగింది. సావధానంగా విన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంబంధిత అంశాలపై సానుకూలంగా స్పందించారు.

# కూటమి పాలనలో యథేచ్ఛగా రాజ్యాంగ ఉల్లంఘన

- రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు. రెడ్‌బుక్ రాజ్యాంగం
- చంద్రబాబు, లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగంతో అరాచకం
- రాజ్యాంగం పట్ల ఏ మాత్రం గౌరవం లేని వారి పాలన
- వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవం వేడుకలు.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు

**తాడేపల్లి,మహానాడు:**

భారత రాజ్యాంగ 75వ ఆమోద దినోత్సవాన్ని తాడేపల్లిలోని వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ స్ఫూర్తితో గత అయిదేళ్లలో జగన్ కొనసాగించిన చక్కటి పరిపాలనకు ఇప్పుడు కూటమి ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని ఈ సందర్భంగా వైయస్సార్‌సీపీ నేతలు గుర్తు చేశారు. ప్రభుత్వం రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ, అరాచక పాలనను సాగిస్తోందని వారు ఆక్షేపించారు. రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తామంటూ ఈ సందర్భంగా వైయస్సార్‌సీపీ నేతలు ప్రతిజ్ఞ చేశారు.

### రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు: ఎమ్మెల్సీ, పార్టీ కేంద్ర కార్యాలయం ఇన్‌ఛార్జ్ లేళ్ళ అప్పిరెడ్డి

దేశాన్ని సమైక్యంగా ఉంచేందుకు ఎందరో మహనీయులు పవిత్రమైన భారత రాజ్యాంగాన్ని రూపొందిస్తే, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం సీఎం చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్ తమదైన రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు. అంతేకాదు, తమది రెడ్‌బుక్ రాజ్యాంగమేనంటూ ప్రజల ముందు ప్రకటిస్తున్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడుస్తూ అరాచక పాలన సాగిస్తున్నారు. నేడు కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న



విధానం ఎలా ఉందంటే.. నిజం నిద్రలేచే సరికి, అబద్ధం ప్రపంచాన్ని చుట్టి వస్తుందనే సామెతను తలపిస్తూ.. నిత్యం అబద్ధాలను ప్రచారం చేయడమే పనిగా పెట్టుకుని అధికారంలోకి వచ్చింది.

### రెడ్‌బుక్ రాజ్యాంగం నిలవదు: మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్‌రావు

అన్ని వర్గాలకు న్యాయం చేసేలా రూపొందించుకున్న భారత రాజ్యాంగం ముందు చంద్రబాబు, లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగం నిలవదు. ప్రజాగ్రహంతో ఈ రెడ్‌బుక్ రాజ్యాంగం చెత్తలోకి పోవాల్సిందే. రాష్ట్రంలో కులమతాలకు అతీతంగా, అర్హతే ప్రామాణికంగా అందరికీ న్యాయమైన పాలన అందించిన ఘనత జగన్‌కే దక్కుతుంది. అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో ఆయన పాలన సాగించారు. ఎన్నికల కమిషన్ వంటి వ్యవస్థలను సైతం దాసోహం చేసుకునే శక్తులు విజృంభిస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో రాజ్యాంగస్ఫూర్తి కాపాడేందుకు వైయస్సార్‌సీపీ ముందుకు వస్తోంది.

### జగన్ పాలనలో పరిఢవిల్లిన రాజ్యాంగస్ఫూర్తి: మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు

జగన్ పాలనలోనే రాష్ట్రంలో రాజ్యాంగం స్ఫూర్తి పరిఢవిల్లింది. చంద్రబాబు పాలనలో ఎక్కడ చూసిన అరాచకాలు, అన్యాయాలు, అత్యాచారాలు, ఆస్తుల ధ్వంసం, భావప్రకటన స్వేచ్ఛను హరించేలా తప్పుడు కేసుల నమోదు జరుగుతోంది. రాజ్యాంగ స్ఫూర్తికి కూటమి ప్రభుత్వం పూర్తిగా తిలోదకాలు ఇచ్చింది.

మండల స్థాయిలోని పోలీస్‌స్టేషన్ నుంచి డీజీపీ ఆఫీస్ వరకు వ్యవస్థలను తమ చెప్పుచేతల్లో పెట్టుకుని, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇటువంటి దుర్మార్గమైన పాలన పోవాలంటే మళ్ళీ జగన్ పాలన రావాలి. అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే కార్యక్రమాలతో ప్రజల్లో చైతన్యం తీసుకువస్తాం.

### రాజ్యాంగేతర శక్తులు రాష్ట్రంలో పాలిస్తున్నాయి: రాజశేఖర్, లిడ్‌క్యాప్ మాజీ ఛైర్మన్.

రాష్ట్రంలో నేడు రాజ్యాంగేతర శక్తులు పాలిస్తున్నాయి. బడుగు, బలహీనవర్గాలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం చేయాలనే లక్ష్యంతో రూపుదిద్దుకున్న భారత రాజ్యాంగానికి కూటమి పాలకులు విఘాతం కలిగిస్తున్నారు. అన్ని మత గ్రంథాల కన్నా పవిత్రంగా భారతీయులు భావించే భారత రాజ్యాంగంను పక్కకుపెట్టి, రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని తీసుకువచ్చిన ఘనత చంద్రబాబు, లోకేష్‌కే దక్కుతుంది.

ఈ కార్యక్రమంలో మంగళగిరి, పత్తిపాడు, తాడికొండ, నియోజకవర్గాల పార్టీ ఇన్‌ఛార్జ్‌లు దొంతిరెడ్డి వేమారెడ్డి, బాలసాని కిరణ్‌కుమార్, బాలవజ్రబాబు, పార్టీ గ్రీవెన్స్ సెల్ ఇన్‌ఛార్జ్ అంకంరెడ్డి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 27, ఆగస్టు 2023



## భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య దేశాలకు దిక్సూచి

**- సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు ఎల్. స్వర్ణ లత**

**విజయవాడ,మహానాడు:**
మన రాజ్యాంగం సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, సమానత్వ, సౌభ్రాతృత్వాలకు ప్రతీకని సమాచార పౌరసంబంధాల శాఖ



అదనపు సంచాలకులు ఎల్. స్వర్ణ లత తెలిపారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత రాజ్యాంగం అమల్లో ఉండి నేటికి 75 సంవత్సారాల అయ్యిందన్నారు. ఈ సందర్భంగా సమాచార పౌరసంబంధాల శాఖ అదనపు సంచాలకులు ఎల్. స్వర్ణ లత సమాచార పౌరసంబంధాల శాఖ కార్యాలయంలో మంగళవారం ఉద్యోగులతో ఆఫీస్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా అదనపు సంచాలకులు మాట్లాడుతూ సర్వమానవ సమానత్వాన్ని సహేతుకంగా నిరూపించిన సమతావాది అంబేద్కర్ అని అన్నారు. ప్రపంచంలోని అనేక రాజ్యాంగాలకు మన రాజ్యాంగం దిక్సూచిగా నిలుస్తుందన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాల పునాదులపై రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. ఈ చారిత్రాత్మక ఘటనలో ఉద్యోగులుగా మనం ఇందులో భాగస్వామ్యం కావడం మనందరికీ గర్వకారణమన్నారు. రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సారథ్యంలో రాజ్యాంగానికి రూపకల్పన జరిగిం దన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడటంలో రాజ్యాంగందే కీలక పాత్ర అని అన్నారు. ప్రాముఖ్యత గల రాజ్యాంగ దినోత్సవాన్ని భావితరాలకు అందించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ బి. పూర్ణ చంద్రరావు, అసిస్టెంట్ డైరెక్టర్లు ఎం. భాస్కర నారాయణ, వెంకట్రాజ్ గౌడ్, జీవీ ప్రసాద్, ఎకౌంట్స్ ఆఫీసర్ జీ. రమణయ్య, అధికారులు, ఆఫీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రోడ్లు అధ్వాన్నం

- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
- అందోల్ నియోజకవర్గం లో 30 కోట్లతో రోడ్ల మరమ్మతులకు శంకుస్థాపన

**అందోల్,మహానాడు:**
గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రోడ్ల మరమ్మత్తులు లేక రాష్ట్రంలో రోడ్లన్నీ అధ్వాన్నంగా తయారయ్యాయి అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం అందోల్ నియోజకవర్గంలో సుమారు 30 కోట్లతో వివిధ రోడ్డు పునర్నిర్మాణం పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత పది సంవత్సరాల కాలంలో రోడ్ల మరమత్తు పనులు చేపట్టకపోవడం తో రోడ్లన్నీ అధ్వానంగా తయారయ్యాయి అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం రోడ్ల పునర్నిర్మాణ పనుల్లో ఉందన్నారు. అందులో నియోజకవర్గంలో మంగళవారం రూ .30 కోట్లతో వివిధ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసినట్లు మంత్రి తెలిపారు. మంగళవారం పుల్కల్ మండలం కోడూరు ఎక్స్ రోడ్డు నుండి కొండారెడ్డిపల్లి ఎక్స్ రోడ్ వరకు కోట్లతో, డాకుర్ పిడబ్ల్యుడి రోడ్డు నుండి పోతిరెడ్డిపల్లి ఎక్స్ రోడ్ వరకు కోట్లతో, రోళ్ల పహాడ్ గేట్ నుండి గ్రామం వరకు కోట్లతో రోడ్డు నిర్మాణం పనులకు మంత్రి దామోదర్ శంకుస్థాపన చేశారు.

రానున్న రోజుల్లో రాష్ట్రంలోని అన్ని రోడ్లకు మరమ్మతు పనులు చేపట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే కులగనున కార్యక్రమం పూర్తికావస్తుందన్నారు. సామాజిక ఇంటింటి సర్వే పూర్తికాగానే ప్రభుత్వం నీకు నివేదిక అందజేయున్నట్లు తెలిపారు. చలికాలంను దృష్టిలో పెట్టుకొని



సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు గురుకుల పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.

గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు గురుకుల పాఠశాల విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీలు మేస్చార్జీలు పెంచిందన్నారు విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించేలా చర్యలు చేపట్టిందన్నారు. చలికాలంలో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఉండడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్, పంచాయతీ రాజ్, ఎస్ ఈ జగదీశ్, ఆర్ డి ఓ పాండు, మండల ప్రత్యేక అధికారి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు పథకాలను అందేలా చూడాలి

- రైతులకు 31 వేల కోట్ల రుణమాఫీ
- పత్తి, ధాన్యం కొనుగోలు వేగవంతం
- ప్రతి మండల కేంద్రంలోనూ గ్రంధాలయం
- ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకం అందిస్తాం
- తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

**మేడ్చల్,మహానాడు:**
దేశంలో ఎక్కడలేని విధంగా ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిందని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లాలోని కూకట్పల్లి, మేడ్చల్ నియోజకవర్గం పర్యటించారు.

ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నియమితులైన శ్రీనివాస్ రెడ్డి ప్రమాణస్వీకారంలో పాల్గొన్నారు. అలాగే మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహ్మా యాదవ్, వైస్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణస్వీకార కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్, రాష్ట్ర మహిళా సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శోభారాణి తదితరులతో కలిసి పాల్గొన్నారు. రూ. 3.25 కోట్ల నిధులతో నూతనంగా నిర్మించిన మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. అంతకుముందు కూకట్పల్లి తాసిల్దారు కార్యాలయంలో ఎమ్మెల్యే కృష్ణారావుతో కలిసి 504 మంది మహిళలకు రూ. 5 కోట్ల పైచిలుకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ అభివృద్ధి పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్నాయని చెప్పారు. రైతులకు రుణమాఫీలో భాగంగా 31 వేల కోట్ల నిధులతో రెండు లక్షల రుణాలు మాఫీ చేసిన్నట్లు చెప్పారు. సాంకేతిక కారణాలతో పలువురు రైతులకు రుణమాఫీ జరగలేదని త్వరలోనే అది పూర్తవుతుందని అన్నారు. ప్రస్తుతం ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలలో రైతులు పండించిన ఉత్పత్తులను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఈ



కొనువులను మరింత వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించినట్లు చెప్పారు. వ్యవసాయ రంగాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నారని అన్నారు. మార్కెట్ కమిటీ పాలక వర్గం రైతుల అభివృద్ధి కోసం పనిచేయాలని సూచించారు.

కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గ్రంధాలయం చైర్మన్ డాక్టర్ రియాజ్,తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభా రాణి, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కొల్లాన్ హనుమంత్ రెడ్డి,రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, టీటీడీ బోర్డు సభ్యులు మహేందర్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భూపాతి రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సరిత వెంకటేష్,తెలంగాణ రాష్ట్ర హాజ్ కమిటీ మెంబెర్ మహమ్మద్ ముజీబుద్దీన్,మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బొమ్మలపల్లి నర్సింహా యాదవ్,మేడ్చల్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ ఛైర్మెన్ దీపాక నర్సింహా రెడ్డి, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ యాదవ్, ఘట్కేసర్ మున్సిపాలిటీ ఛైర్మన్ మల్లి పావని జంగయ్య యాదవ్,జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్,మేడ్చల్ నియోజకవర్గం మండల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

- టిటిడి ఈవో శ్యామల రావు

**తిరుచానూరు,మహానాడు:**
శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నట్లు టిటిడి ఈవో శ్రీ శ్యామలరావు తెలిపారు. తిరుచానూరులోని పసుపు మండపం నుంచి పుష్కరిణి, ఆలయ వీధుల్లో తిరుపతి టిటిడి జేఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీధర్, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు తదితర అధికారులతో కలిసి శనివారం బ్రహ్మోత్సవాల



ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ నవంబర్ 28 నుంచి డిసెంబరు 6వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయని, అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకుని విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. చలువపందిళ్లు, రంగోలీలు, క్యూలైన్లు, బారికేడ్లు తదితర ఇంజినీరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఆలయం, పరిసర ప్రాంతాల్లో విద్యుత్ అలంకరణలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, పిఏ సిస్టమ్, ఎల్ఇడి తెరలు ఏర్పాటు చేయాలన్నారు.

హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో కళాబృందాలతో



ఆకర్షణీయంగా ఉండేలా ప్రదర్శనలు చేపట్టాలని సూచించారు. భక్తులను ఆకట్టుకునేలా తిరుపతిలోని మహతి కళాక్షేత్రం, అన్నమాచార్య కళామందిరం, రామచంద్ర పుష్కరిణి, శిల్పారామం, తిరుచానూరులోని ఆస్థాన మండపంలో ధార్మిక, సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటుచేయాలని కోరారు. శుక్రవారపు తోటలో పుష్పప్రదర్శన శాలతోపాటు ఆకట్టుకునేలా పుష్పాలంకరణలు చేపట్టాలని ఈవో సూచించారు. బ్రహ్మోత్సవాల రోజులతోపాటు పంచమితీర్థం నాడు మెరుగ్గా భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని, తోళప్ప గార్డెన్స్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అన్నప్రసాద వితరణకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, పోలీసు, రెవెన్యూ, పంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకుని భక్తులకు పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఈ బ్రహ్మోత్సవాలను సంప్రదాయ బద్ధంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు.

ఈ సమావేశంలో టిటిడి ఆగమ సలహాదారు శ్రీనివాసాచార్యులు, చీఫ్ ఇంజినీర్ సత్యనారాయణ, ఎఫ్ఏ & సీఏవో బాలాజీ, ఎస్ఇ (ఎలక్ట్రికల్స్) వేంకటేశ్వర్లు, ట్రాన్స్పోర్టు జిఎం శేషారెడ్డి, ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్, తదితర అధికారులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా సబ్బితం గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించిన మంత్రి కొండా సురేఖ

- రంగాపూర్ వద్ద మంత్రికి ఘనస్వాగతం పలికిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

**పెద్దపల్లి,మహానాడు:**
సబ్బితం గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయాన్ని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సందర్శించారు. దేవాలయ సందర్శనకు వచ్చిన మంత్రి సురేఖ కి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు రంగాపూర్ గ్రామం వద్ద ఘనస్వాగతం పలికారు. కళాకారుల కోలాటాల మధ్య



రంగాపూర్ నుండి సబ్బితం తీసిన ర్యాలీలో మంత్రి సురేఖ పాల్గొన్నారు. జన నీరాజనాల నడుమ మంత్రి కొండా సురేఖ ప్రజలకు అడుగడుగునా అభివాదం చేసుకుంటూ ముందుకు సాగారు.

దేవాలయానికి చేరుకున్న మంత్రికి ఆలయ నిర్వాహకులు, పండితులు వేదమంత్రాల నడుమ పూర్ణకుంభంతో సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ సీతారామచంద్రులు, ఆంజనేయ స్వామి వారికి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం దేవాదాయ శాఖ సిజిఎఫ్ నిధుల నుండి రూ. 50 లక్షలతో దేవాలయాభివృద్ధికి చేపట్టనున్న పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, ఈ రోజు సబ్బితంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయాభివృద్ధికి సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషాన్నిచ్చిం దని మంత్రి అన్నారు. దేవాదాయ శాఖ సిజిఎఫ్ నిధుల నుండి 50 లక్షల రుపాయలను దేవాలయాభివృద్ధికి వెచ్చిస్తున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు. శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయానికి వున్న ప్రాశస్త్యం దృష్ట్యా దేవాలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకున్నట్లు స్పష్టం చేశారు.

ఓదెల మల్లిఖార్జునస్వామి దేవాలయానికి అనుబంధ ఆలయంగా దేవాదాయ శాఖ నుండి ప్రతి నెల ఇరవై వేల రూపాయలను శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాయలయానికి మంజూరు చేస్తున్నట్లు మంత్రి సురేఖ ప్రకటించారు. ధూప దీప నైవేద్యం పథకాన్ని దేవాలయానికి వర్తింపజేస్తామని ప్రకటించారు. గ్రామస్తులందరూ ఈ కార్యక్రమానికి హాజరుకావడం పట్ల మంత్రి సురేఖ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## కొత్తపేటలో షెటిల్ కోర్టును ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు



**కొత్తపేట, మహానాడు:** కొత్తపేట గ్రామం కమ్మిరెడ్డిపాలెంలో అంబేద్కర్ వెల్ఫేర్ ఎస్ సీ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన షెటిల్ కోర్టును స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మి భాస్కరరావు, ధరణాల రామకృష్ణ, మిద్దె ఆదినారాయణ, బీర ఇస్సాక్, దేవపాటి వెంకటేశ్వరరావు, గుబ్బల మూర్తి, నల్ల శ్రీను, అంబటి సత్యనారాయణ, స్టీఫెన్ బాబు, జెక్కల అరుణ్ కుమార్, మోర్త మహాలక్ష్మి,మాకే నరసింహామూర్తి, బీర జగపతి, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి లోకేష్‌ను కలిసి సీఎంఆర్ఎఫ్‌కు పలువురు విరాళాలు అందజేత

**అమరావతి, మహానాడు:**
ఉండవల్లిలోని నివాసంలో విద్య, ఐటీ శాఖల





మంత్రి నారా లోకేష్ ను కలిసి సీఎంఆర్ఎఫ్ కు పలువురు విరాళాలు అందజేశారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ఆధ్వర్యంలో నియో జకవర్గ నాయకులు, ప్రజలు కలిసి రూ.10,50,000 చెక్కును మంత్రి లోకేష్ కు అందజేశారు. రాజమండ్రికి చెందిన జి.గోవింద రావు రూ.5 లక్షల విరాళం అందజేశారు. విజయవాడకు చెందిన ట్విల్స్ క్లాతింగ్ ప్రైవేట్ లిమిటెడ్ యజమాని గమిని నవీన్ రూ.5 లక్షల చెక్కును అందజేశారు.

ప్రజారాజధాని అమరావతి నిర్మాణం కోసం ప్రతిపాడు నియోజకవర్గం పెదనందిపాడు మండలం పుసులూరుకు చెందిన గింజుపల్లి వీరయ్య చౌదరి రూ.2 లక్షల విరాళం అందజేశారు. శ్రీకాళహస్తికి చెందిన ఎన్.పున్నారావు రూ.లక్ష విరాళం అందజేశారు. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునేందుకు ముందుకు వచ్చిన వారికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధి పథకంలో గ్రామాభివృద్ధి మెండుగా జరగాలి

- కొత్త పనులను చేర్చాలి... గ్రామాల్లో అంతర్గత పనులకు అనుమతివ్వాలి
- కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భేటీ

**ఢిల్లీ,మహానాడు:**
మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ హామీ పథకంలో భాగంగా పనులు చేస్తున్న సీసీ రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణం, అంగన్వాడీ, వ్యవసాయ ఉత్పత్తుల గిడ్డంగులు, మహిళా స్వయం సహాయక సంఘాల భవనాల నిర్మాణాలకు సంబంధించి అంచనా వ్యయం నిధులను పెంచాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా వరుసగా కేంద్ర మంత్రులతో భేటీ అయిన పవన్ కళ్యాణ్ మంగళవారం శివరాజ్ సింగ్ చౌహాన్ తో పలు కీలకమైన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రతిపాదిత అంశాలను పవన్ కళ్యాణ్ కేంద్ర మంత్రి ముందు ఉంచారు.

"ఉపాధి పథకంలో కూలీల బడ్జెట్ ను పెంచడం ఎంతో ప్రయోజనకరం. రూ.2081 కోట్ల కూలీల వేతన సొమ్ములను వెంటనే విడుదల చేసినందుకు ధన్యవాదాలు. అధునాతన వాటర్ షెడ్ల నిర్మాణ పథకం కింద రాష్ట్రానికి



59 ప్రాజెక్టులను కేటాయించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నాం. గిరిజనులకు ఆర్థిక శక్తి పెపొందించేలా కాఫీ తోటల పెంపకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఉపాధి పనుల్లో భాగంగా పిఎమ్ ఆవాస్ యోజన ద్వారా ఇళ్లు కట్టుకోవడానికి 90 రోజులు పని దినాలు ఉంటాయి. అలాంటి వారికి అదనంగా 100 రోజుల పని దినాలు కల్పించాలనేది మా ఆలోచన. దీనిపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాము.

దీంతో పాటు ఉపాధి నిధులతో శ్మశానవాటికలు, పంచాయతీ భవనాలకు ప్రహరీల నిర్మాణం, దోబిఘాట్ లు, ఆరోగ్య సబ్ సెంటర్లు, గ్రామాల్లో తాగునీటికి అవసరమైన పనులు చేసేందుకు ఉపాధి పథకంలో అవకాశం ఇస్తే గ్రామీణులకు మరింత ఉపయోగపడుతుంది. అలాగే వాటర్ షెడ్ పథకం రాష్ట్రానికి ఎంతో ప్రయోజనకరం. ముఖ్యంగా కరవు ప్రాంతాల్లో ఎంతో ఉపయోగపడే ఈ పథకానికి రాష్ట్ర వాటా నిధులను తగ్గించి 90 : 10 దామాషా ప్రకారం నిధుల కేటాయింపులు జరపాలని కోరుతున్నాము.

### గ్రామీణ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం

గ్రామీణ రోడ్లను ఆధునీకరించడానికి ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన, ఏపీ రూరల్ రోడ్డు ప్రాజెక్టు, నాబార్డు, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ముందుకు వెళ్తున్నాం. రాష్ట్రంలో 2,643 గ్రామాలకు అనుసంధాన రోడ్లు వేయాలని గుర్తిస్తే, దానిలో పీఎం గ్రామీణ సడక్ యోజన కింద 413 రోడ్లు నిర్మాణానికి మాత్రమే అనుమతి లభించింది. 2,230 గ్రామాలకు ఇంకా అనుసంధాన రోడ్లు వేయాల్సి ఉంది. గ్రామీణ సడక్ యోజన - 4 కింద గ్రామాల్లోని అంతర్గత దారులు కూడా బాగు చేసుకునేందుకు అవకాశం కల్పించాలి. ముఖ్యంగా పాఠశాలలు, ఆస్పత్రులు, మార్కెట్లు, పరిపాలన భవనాలకు వెళ్లే అధ్వాన రోడ్లను బాగు చేసుకునేందుకు కేంద్రం చొరవ చూపాలి. 100 జనాభా దాటిన గ్రామాలకు సైతం అనుసంధాన రోడ్లు వేసుకునేందుకు పథకంలో చోటు కల్పించాలి" అని కోరారు.

06

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 27, ఆగస్టు 2023 ||

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం ఉన్న మనదేశంలో భిన్నత్వంలో ఏకత్వం, ప్రజల హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్యస్ఫూర్తిని కాపాడడంలో భారత రాజ్యాంగందే కీలక పాత్ర. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75వ వసంతంలోకి అడుగు పెడుతున్న శుభసందర్భంలో రాజ్యాంగ నిర్మాతలైన బిఆర్ అంబేద్కర్, న్యాయ కోవిదులు, రాజ్యాంగ నిపుణులు, స్వాతంత్ర సమరయోధుల సేవలను స్మరించుకోవడం మన కర్తవ్యం. వచ్చే విద్యా సంవత్సరం నుండి కాన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా ఫర్ చిల్డ్రన్ పేరుతో ప్రత్యేకంగా ఒక పుస్తకం రూపొందించి అందించబోతున్నామని విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రాథమిక హక్కులు, ఇతర అంశాల గురించి విద్యార్థి దశ నుండే సులభంగా అర్థం అయ్యేలా చెయ్యడమే ఈ పుస్తకం లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.









# భావ వ్యక్తీకరణపై యువగళం యాత్రలో గళమెత్తా...

- గత పాలకులు రాజ్యాంగ నిబంధనలను పాటించలేదు
- బాలల రాజ్యాంగం పుస్తకాన్ని విద్యార్థులకు అందిస్తాం
- స్ఫూర్తి ప్రదాతల చరిత్రను కూడా పొందుపరుస్తాం
- 75వ రాజ్యాంగ దినోత్సవంలో మంత్రి నారా లోకేష్

**అమరావతి, మహానాడు:**
గత అయిదేళ్లలో రాజ్యాంగం విలువ తెలుసుకున్న మొదటి వ్యక్తిని నేను, ఈ పుస్తకం పట్టుకొని పాదయాత్ర చేశాను, నేను అధికారులతో మాట్లాడేటపుడు కొన్ని అంశాలను మార్కింగ్ చేశాను. ఆర్టికల్ 19 ప్రకారం ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్, ఫ్రీడమ్ ఆఫ్ ఎక్స్ ప్రెషన్ గురించి అప్పట్లో గళమెత్తానని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమరావతి సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... నేను పాదయాత్ర చేసేటప్పుడు నాటి పాలకులు, అధికారులు రాజ్యాంగ నిబంధనలను పాటించలేదు.





నాతోపాటు అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబును ఎన్నో ఇబ్బందులకు గురిచేశారు. దాని ఫలితంగా గత ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారు.

రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉంది. ఈ సందర్భంగా విద్యా శాఖ మంత్రి గా నేను ఒక నిర్ణయం తీసుకున్నాను. వచ్చే విద్యా సంవత్సరం నుండి పిల్లలకు కాన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా ఫర్ చిల్డ్రన్ అనే పేరుతో ప్రాథమిక హక్కులు, ఇతర అంశాలు, స్వాతంత్ర్య సమర యోధుల చరిత్ర తెలిసే విధంగా బాలల రాజ్యాంగ పుస్తకాలు రూపొందించి అందించాలని నిర్ణయించాం. రాజ్యాంగం ఏమి రాశారనే అంశంపై ప్రజాచైతన్యం అవసరం. లేకపోతే సమాజం నష్టపోతుంది. ప్రిన్సిపల్ జస్టిస్, ఈక్వాలిటీ, ఫ్రెటర్నిటీ వంటి అంశాల గురించి అందరూ తెలుసుకోవాల్సి ఉంది.

రాజ్యాంగంపై చైతన్యం కలిగించేందుకు స్కూలు పిల్లలకు ఇంటరాక్టివ్ యాక్టివిటీస్, పజిల్స్, క్విజ్ వంటివి పెట్టాలని నిర్ణయించాం. దేశానికి రోల్ మోడల్స్ అయిన మహాత్మాగాంధీ, నెహ్రూ, అంబేద్కర్, సర్దార్ పటేల్, మౌలానా అజాద్, సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి మహనీయుల ప్రొఫైల్స్‌ను పిల్లలకు అందించే బాలల రాజ్యాంగ పుస్తకంలో పొందుపరుస్తాం.

**ప్రముఖులతో కమిటీ ఏర్పాటుచేస్తాం**

న్యాయ నిపుణులు, విద్యావేత్తలు, పాలసీ మేకర్స్, ప్రజాప్రతినిధులు, చైల్డ్ రైట్ ఆర్గనైజేషన్ ప్రతినిధులతో కమిటీ వేసి, వారి సూచనల మేరకు బుక్ రూపొందించాలని నిర్ణయించాం. ఈ పుస్తకాన్ని స్కూల్ కరిక్యులమ్ లో ఇంటిగ్రేట్ చేస్తాం. టీచర్లకు అవసరమైన శిక్షణ ఇస్తాం. పెద్దఎత్తున లైబ్రరీలకు పంపిణీ చేయాలని నిర్ణయించాం.



రాజ్యాంగం అందరికీ సమానంగా అమలుకావాలి. అయిదేళ్లుగా రాష్ట్రంలో రాజ్యాంగాన్ని సరిగా అమలుచేయక పోవడంవల్ల ప్రజలంతా నష్టపోయారు. అందులో మేం కూడా ఉన్నాం. అధికారులు రాజ్యాంగాన్ని అందరికీ సమానంగా అమలుచేయాలని కోరుకుంటున్నాను. రాబోయే అయిదేళ్లలో ఆంధ్ర మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ తేవాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని కష్టపడుతున్నాం. రాజ్యాంగంలో ప్రజల కోసం అని ఉంది, నేను మాత్రం పిల్లల కోసం అనే దాన్ని బలంగా నమ్ముతాను. పిల్లలే మన భవిష్యత్తు, పిల్లలే మన సంపద, రాబోయే రోజుల్లో భారతదేశం నెం.1గా ఎదగడం బాలలపైనే ఆధారపడి ఉంది.

**రాజ్యాంగం ప్రశ్నించే ధైర్యాన్నిచ్చింది**

ఎంతో మంది త్యాగాల ఫలితం స్వాతంత్ర్యం. కానీ ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చింది మాత్రం నవంబర్ 26, 1950. రాజ్యాంగం అమలు అయిన తరువాతే అందరూ సమానం అనే భావన వచ్చింది, మాట్లాడే హక్కు వచ్చింది, ప్రశ్నించే ధైర్యం ఇచ్చింది. స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం అందించింది రాజ్యాంగం. మనతో పాటు అనేక దేశాలు స్వాతంత్ర్యం సాధించుకున్నా అభివృద్ధి చెందలేదు, సంక్షోభంలోకి వెళ్లిపోయాయి. కానీ సూపర్ పవర్‌గా ఎదుగుతున్నాం. అది మన రాజ్యాంగానికి ఉన్న గొప్పతనం. అనేక కులాలు, భాషలు, ప్రాంతాలు, ఎన్నో సంక్షోభాలు ఎదుర్కున్నా మనం నిలబడ్డాం అది రాజ్యాంగం సత్తా. ఈ సందర్భంగా రాజ్యాంగం రూపకర్తలను మనం స్మరించుకోవాలి. రాజ్యాంగం ముసాయిదా కమిటీ అధ్యక్షుడిగా డాక్టర్. బీఆర్ అంబేద్కర్ చేసిన కృషి ఒక చరిత్ర. సామాన్య దళిత కుటుంబంలో పుట్టి దేశానికి స్వేచ్ఛ, ప్రజలకు ప్రాథమిక హక్కులు, రక్షణ కల్పించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్. రాజ్యాంగం దుర్వినియోగం అయ్యిందని తెలిస్తే దానిని కాల్చే మొదటి వ్యక్తిని నేనే అని ధైర్యంగా చెప్పిన వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్. ప్రజాస్వామ్యం బలం మన రాజ్యాంగం. ప్రపంచంలోనే ఉత్తమ రాజ్యాంగం మనది. దీని వెనుక ఎంతో మంది కృషి ఉందని మంత్రి లోకేష్ చెప్పారు.

# రాజ్యాంగంతోనే సామాజిక న్యాయం

- ప్రపంచంలోనే గొప్ప లిఖితపూర్వక రాజ్యాంగం మనది
- విభిన్న జాతులు, మతాలు, కులాల మనుగడ రాజ్యాంగ ఫలమే
- రాజ్యాంగ దినోత్సవ వేడుకలో వక్తలు వ్యాఖ్య

**మంగళగిరి, మహానాడు:** భారత రాజ్యాంగంతోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) నేతలు అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జాతిపిత మహాత్మాగాంధీ, నందమూరి తారకరామారావు చిత్ర పటాలకు నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న ఆమోదించిన రోజు. రాజ్యాంగాన్ని గౌరవించుకునే అవకావం రావడం గర్వకారణంగా ఉంది. ప్రపంచంలోనే గొప్ప లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాంగం ఉండడం మరో గర్వకారణం. భారత రాజ్యాంగం ఆమోదం పొంది నేటికి 75 ఏళ్లు పూర్తి అయింది.

ఎందరో మేధావుల కృషితో సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా భారతావనిని నిలబెట్టేలా రాజ్యాంగాన్ని రూపొందించి, భారత ప్రజలకు స్వేచ్ఛా వాయువులను అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. దేశంలో ఎన్నో మతాలు, కులాలు, జాతులు కలిసి మనుగడ సాగిస్తున్నాయంటే అది రాజ్యాంగం గొప్పతనమేనని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యస్ఫూర్తిని కాపాడటంలో రాజ్యాంగం పాత్ర కీలకమని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రేరణతో 2015 నుంచి ఏటా



రాజ్యాంగ దినోత్సవం నిర్వహిస్తున్నామని..దార్శనికుల త్యాగాలు, శ్రమ ఫలితంగా రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని గుర్తు చేశారు.

కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, దేవినేని ఉమామహేశ్వరరావు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్య రావు, ఏపీ బయోడైవర్సిటీ చైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్, వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ విజయ్ కుమార్, మాజీమంత్రి నెట్టెం రఘురాం, టీడీపీ మీడియా కో ఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

# జస్టిస్ జగన్నాథరావు మృతిపై సీఎం సంతాపం

**హైదరాబాద్, మహానాడు:**
సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జగన్నాథరావు మృతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా, కేరళ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ జగన్నాథరావు పలు కీలక కేసుల పరిష్కారంలో తనదైన ముద్ర వేశారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

జస్టిస్ జగన్నాథరావు కుమారుడు, ఝార్ఖండ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎస్.రామచంద్రరావు, వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుభూతి తెలిపారు. జస్టిస్ జగన్నాథరావు అంత్యక్రియలు బుధవారం హైదరాబాద్‌లో జరగనున్నాయి.









# దొంగ పత్రాలు సృష్టించి భూమి కబ్జా చేశారు...

- భూ సమస్యలపై వెల్లువెత్తిన వినతులు
- అర్జీలు స్వీకరించి పరిష్కారానికి అధికార్లకు ఫోన్లు చేసిన మాజీ మంత్రి నెట్టెం రఘురాం, కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్

**మంగళగిరి, మహానాడు:**
తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో మంగళవారం ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. మాజీ మంత్రి నెట్టెం రఘురాం, కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్ అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీదారుల సమస్యలపై వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్లు చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

- తమ కుటుంబం కాకుమాను మండలం, తెలగాయపాలెం నుండి బతుకుదెరువుకోసం బాపట్ల వెళితే మల్లంపాటి నాగేశ్వరరావు అనే వ్యక్తి తమ భూమికి దొంగ పత్రాలు సృష్టించి కబ్జా చేశారని తమ భూమిని విడిపించి తనకు న్యాయం చేయాలని బాపట్లకు చెందిన చామర్తి స్వామి నేతలకు విజ్ఞప్తి చేశారు.
- ఎన్టీఆర్ జిల్లా, తిరువూరు మండలం, గంపలగూడెం గ్రామానికి చెందిన మరీదు నాగేశ్వరరావు విజ్ఞప్తి చేస్తూ.. తాను టీడీపీ సానుభూతి పరుడననే కారణంతో స్థానిక వైసీపీ నాయకులు తనపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని.. తప్పుడు మార్గంలో తన పురుగుమందుల షాప్ ను సీజ్ చేయించి తన జీవనాధారంపై దెబ్బ కొట్టారని... తనకు న్యాయం చేయాలని సీజ్ చేసిన షాప్ ను తెరిపించాలని వేడుకున్నారు.
- ఎన్టీఆర్ జిల్లా నందిగామకు చెందిన చిన్న అంకయ్య విజ్ఞప్తి చేస్తూ.. తాము వ్యాపారం రీత్యా ప్రకాశం జిల్లా చంద్రశేఖర పురం మండలం పెదగోగులపల్లె గ్రామం నుండి నందిగామకు వెళ్లగా తమ భూమిని మాదాల శ్రావణి అనే మహిళ తన పేరుమీదకు మార్చుకున్నారని.. దీనికి సహకరించిన అధికారులు, భూమిని కొట్టేసేందుకు అక్రమంగా రాయించుకున్న మహిళపై కఠిన చర్యలు తీసుకోవాలని నేతలకు ఫిర్యాదు చేశారు.
- కడప జిల్లా, సిద్ధవటం వెంకటాయపల్లె గ్రామానికి చెందిన జ్యోతి దానమ్మ విజ్ఞప్తి చేస్తూ.. తనకు అనుకూలంగా కోర్టు తీర్పు ఇచ్చినా.. అధికారులు తమ భూమికి పట్టా ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని.. దయ చేసి తాము సాగుచేసుకుంటున్న భూమికి పట్టా ఇచ్చి ఆదుకోవాలని ఆమె నేతలకు విజ్ఞప్తి చేశారు.
- తనకు గత టీడీపీ ప్రభుత్వంలో ఒంటరి మహిళ పింఛన్ వచ్చేదని తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం తన పింఛన్ ను తొలగించిందని.. తనకు ఎటువంటి ఆధారం లేదని.. తనకు గతంలో వస్తున్న ఒంటరి మహిళా పింఛన్ ను ఇచ్చి ఆదుకోవాలని గుంటూరు జిల్లా తాడేపల్లి మహానాడుకు చెందిన గట్టికొప్పుల కుమారి అనే మహిళ విజ్ఞప్తి చేశారు.
- పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన ఉప్పు తోళ్ల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేస్తూ.. తమ స్వగ్రామమైన ముటుకూరులో తమకు తాతల నుండి వారసత్వంగా వచ్చిన భూమిని చల్లా రాఘవులు అనే వ్యక్తి అక్రమంగా ఇతరులకు అమ్మారని అతనిపై చర్యలు తీసుకుని తన భూమి తనకు దక్కేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.
- ప్రకాశం జిల్లా కంభం మండలం తురిమెళ్ల గ్రామానికి చెందిన చాపా గాలిరెడ్డి విజ్ఞప్తి చేస్తూ.. తనకు వారసత్వంగా వచ్చిన భూమి, తన స్వాధీనంలో ఉన్న భూమికి అన్ని డాక్యుమెంట్లు ఉన్నా.. అధికారులు ఆన్ లైన్ చేయకుండా ఇబ్బంది పెడుతున్నారని. దయచేసి తన భూమిని తన పేరుపై ఆన్ చేసేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.
- కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గానికి చెంది బోయ కాశీనాథ్ విన్నవించుకొంటూ.. తనకు పిత్రార్జితంగా సంక్రమించిన పొలాన్ని హనుమంతు అనే వ్యక్తి కొట్టేసేందుకు యత్నిస్తున్నారని.. దయ చేసి అతని చర్యలకు అధికారులు అడ్డుకట్ట వేసి తన భూమిని తనకు దక్కేలా చూడాలని నేతలను విజ్ఞప్తి చేశారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

07

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 27, ఆగస్టు 2023 ||

## కావలి ప్రజల దాహార్తిని తీర్చిన మాగుంట

- జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి

**కావలి, మహానాడు:** కావలి ప్రజల దాహార్తిని తీర్చిన వ్యక్తి మాగుంట సుబ్బరామరెడ్డి అని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. దివంగత ఎంపీ మాగుంట సుబ్బరామరెడ్డి 77వ జయంతి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల ఆయన విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ(టీడీపీ) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పాల్గొని సుబ్బరామరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవ చేయాలనే దృఢ సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చి, ఒంగోలు పార్లమెంట్ సభ్యునిగా గెలుపొందాని, దేశ ప్రధానులు, రాష్ట్ర ముఖ్యమంత్రులు నుండి ప్రశంసలు అందుకున్న వ్యక్తి మాగుంట అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, పట్టణ మహిళా అధ్యక్షురాలు అర్షియా బేగం, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మాగుంట అభిమానులు పాల్గొన్నారు.






## పేద వర్గాలకు ప్రత్యక్ష దైవం అంబేద్కర్

- గుడివాడ ఎమ్మెల్యే వెనిగంట్ల రాము

**గుడివాడ, మహానాడు:**

బడుగు బలహీన, అణగారిన వర్గాలకు నేటి సమాజంలో నిజమైన దేవుడుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నిలిచి ఉన్నారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. పట్టణం ఏలూరు రోడ్డులోని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కార్యాలయం ప్రజా వేదికలో 75వ రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఉదయం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులర్పించారు.

అనంతరం రాజ్యాంగ కరదీపికను చేత పట్టుకున్న ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడారు. ప్రపంచ దేశాలలో అనేక చోట్ల అస్థిరత చోటుచేసుకుంటున్న నేటి సమయంలో... భిన్నత్వంలో ఏకత్వంతో కూడిన భారత దేశం స్థిరంగా ముందుకు సాగుతుందంటే అందుకు అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ఫలితమేనన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, రాజ్యాంగ హక్కులను ప్రజలందరికీ సమానంగా అందించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాలన చేస్తున్నాయని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. నేటి యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగు జాడల్లో నడుస్తూ,అంబేద్కర్ కలగన్న భారతావని రూపకల్పనలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఐఎఫ్ఎస్ అధికారి కాకొల్లు బస్కాకరరావు, స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, నందివాడ మండల టీడీపీ అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, నాయకులు వసంతవాడ దుర్గారావు, అల్లాడ శ్రీనివాస్, గోపాలకృష్ణ, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ఎన్డీఏ ప్రభుత్వ పాలన

- మైలవరం శాసన సభ్యుడు వసంత వెంకట కృష్ణప్రసాదు

**విజయవాడ, మహానాడు:** విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని మైలవరం శాసన సభ్యుడు వసంత వెంకట కృష్ణప్రసాదు కార్యాలయంలో 75 వసంతాల రాజ్యాంగ దినోత్సవం మంగళవారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజా



స్వామ్యం అనేది ప్రజల హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం, వంటి మౌలిక విలువలపై ఆధారపడి ఉంటుంది. ఈ విలువలను పరిరక్షించడం, ప్రజాస్వామ్య వ్యవస్థను విజయవంతంగా నిర్వహించడం రాజ్యాంగం ప్రధాన బాధ్యత.

రాజ్యాంగం అనేది దేశ ప్రజల హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం వంటి మౌలిక విలువలను పరిరక్షించే పటిష్ఠమైన కవచం. ప్రపంచంలోనే అత్యంత పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో రాజ్యాంగం పాత్ర అసాధారణమైనదన్నారు. ఎన్డీఏ మహాకూటమి ప్రభుత్వం రాజ్యంగ విలువలకు అనుగుణంగా ఏపీలో పాలన కొనసాగిస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఏపీ ఫరిడవిల్లుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్డీఏ మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## హీరో శ్రీతేజ్‌పై కేసు!

**హైదరాబాద్, మహానాడు:** సినీ హీరో శ్రీతేజ్‌పై పోలీసు కేసు నమోదు అయింది. పెళ్లి చేసుకుంటానని హీరో శ్రీతేజ్ మోసం చేశాడంటూ కూకట్‌పల్లి పీఎస్‌లో ఓ యువతి ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. శ్రీతేజ్‌పై గతంలో కూడా కూకట్‌పల్లి పీఎస్‌లో కేసు ఉన్నట్టు పోలీసులు తెలిపారు.

## ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, మహానాడు:** పశ్చిమ నియోజకవర్గంలో ఎప్పటి నుండో తిష్ఠవేసి ఉన్న ప్రజా సమస్యలు తన దృష్టికి వస్తున్నాయని, వీటి పరిష్కా రానికి తప్పక కృషి చేస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీనిచ్చారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అనేక చోట్ల శివారు కాలనీల్లో సరైన రోడ్డు,



డ్రయినేజి వవస్థలు లేవని తమ సమస్యను పరిష్కరించాలని పలువురు మహిళలు కోరారు. కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్ లు, తొలగించిన పెన్షన్లను పునరుద్ధరించాలని కోరగా త్వరలోనే ప్రభుత్వం నుండి మార్గ దర్శకాలు రాబోతున్నాయని అర్హులయిన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీనిచ్చారు.





## దేశ ఐక్యతకు, భద్రతకు భరోసా 'భారత రాజ్యాంగం'

- వర్శిటీలో జరిగిన కార్యక్రమాల్లో వక్తలు

**శ్రీకాకుళం, మహానాడు:**

దేశ సమైక్యతకు, భద్రతకు, శ్రేయస్సుకు అతిపెద్ద భరోసా భారత రాజ్యాంగమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో మంగళవారం వేర్వేరు కార్యక్రమాలు నిర్వహించారు. వర్శిటీ న్యాయవిద్యా విభాగం ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో డాక్టర్ బీఆర్ఏయూ వైస్-ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్.రజని ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాజ్యాంగం దేశానికి ఒక దిక్సూచి, మార్గదర్శకమని అన్నారు. రాజ్యాంగం లేకుండా ప్రజాస్వామ్యం లేదని, దీనిని పకడ్బందీగా అమలు చేస్తే మరింతగా దేశ ఐక్యత వెల్లువిరుస్తుందన్నారు. సోదరభావం, సమానత్వం, స్వేచ్ఛతో కూడిన జాతీయసమైక్యతే రాజ్యాంగం ముఖ్య ఉద్దేశం అని అంబేద్కర్ తెలిపారన్నారు. ప్లాటో, ఫెడిరిక్ బాస్టియట్ వంటి మేధావులు అందించిన ఫిలషాపికల్ లా అనుసరించినట్లయితే సమాజంలోని అనేక సంక్షోభాలు, సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని వీసీ ఆచార్య రజని సూచించారు.

గరిమెళ్ల విజ్ఞాన కేంద్ర వ్యవస్థాపకుడు వీజీకే మూర్తి మాట్లాడుతూ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ వైవిధ్యం గల భారత్ నేటికి బలంగా ప్రయాణం చేస్తుందంటే రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తియేనని అన్నారు. శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందేలా సమాజాన్ని ప్రోత్సహించాలని రాజ్యాంగం వివరించిందని తెలిపారు. 'వర్శిటీ రెక్టార్ ఆచార్య బి. అడ్డయ్య, రిజిస్ట్రార్ పి. సుజాత, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. అనురాధ, న్యాయవిద్యా విభాగం సమన్వయకర్త డాక్టర్‌వై. రాజేంద్రప్రసాద్, డాక్టర్ జె.కె. ఎల్ సుజాత తదితరులు మాట్లాడుతూ రాజ్యాంగం పలు హక్కులను కల్పించిందని, వాటిపై ప్రశ్నించాలనుకున్నా, పోరాడలనుకున్నా బాధ్యతలు, విధులు సక్రమంగా నిర్వర్తించే విధంగా ప్రవర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి. జయలక్ష్మి, విభాగం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంతకుముందు డాక్టర్ బీఆర్ఏయూ ఎన్.ఎస్.ఎస్.కు చెందిన ఏడు యూనిట్లు, గరిమెళ్ల విజ్ఞాన కేంద్రం(శ్రీకాకుళం) సంయుక్తంగా రాజ్యంగ దినోత్సవం సందర్భంగా కేంపస్ లో ర్యాలీ నిర్వహించాయి. రాజ్యాంగ విశిష్టతను తెలుపుతూ నినాదాలు చేశారు. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు, పీఓలు, కేంపస్ లోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని రాజ్యంగ పీఠికను పఠిస్తూ ప్రతిజ్ఞ చేసి పూలమాలలతో అంబేద్కర్ కు ఘననివాళిలు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఎన్.ఎస్.ఎస్.కో-ఆర్డినేటర్ డాక్టర్ డి.వనజ నేతృత్వం వహించారు.

## నిర్మలా సీతారామన్‌తో పవన్ కల్యాణ్ భేటీ

- ఏఐఐబీ రుణంలో వెసులుబాట్లు ఇవ్వండి
- కేంద్ర ఆర్థిక మంత్రిని కోరిన ఏపీ డిప్యూటీ సీఎం

**న్యూఢిల్లీ:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంగళవారం ఢిల్లీలో గౌరవనీయులైన భారత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంత రహదారుల అభివృద్ధికి ఏఐఐబీ రుణంలో వెసులుబాట్లు కోరారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రోడ్ల ప్రాజెక్ట్ (ఏపీఆర్ఆర్‌పీ) కోసం ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ (ఏఐఐబీ) నుంచి తీసుకొన్న రుణానికి సంబంధించి ప్రాజెక్టును 31 డిసెంబర్ 2026 వరకు పొడిగింపు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఏపీ గ్రామీణ రహదారి ప్రాజెక్ట్‌లో మార్పుల కోసం విన్నవించారు.

ప్రాజెక్టు పూర్తి చేసేందుకు 31 డిసెంబర్, 2024 వరకు ఇచ్చిన ప్రస్తుత గడువు సరిపోదు. రుణ ఒప్పందంలో పేర్కొన్న ప్రకారం రీ యింబర్స్‌మెంట్ పద్ధతిలో కాకుండా ముందస్తు చెల్లింపు పద్ధతిలో కొనసాగించాలని కోరారు. డిసెంబర్ 2026 వరకు ప్రాజెక్ట్ పొడిగింపు ఇవ్వాలని, నిధుల చెల్లింపుల



విధానంలో మార్పులు చేయగలరని విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతం ఉన్న 70% (AIIB) 30%+ పన్నులు (AP ప్రభుత్వం) విధానం నుంచి 90% (AIIB) :10% (AP ప్రభుత్వం) మార్పు చేసి.. 455 మిలియన్ US డాలర్ల (అంటే రూ. 3834.52 కోట్లు) బ్యాంక్ ఒప్పుకొన్న మేరకు వాటాను కొనసాగిస్తూ నిధుల విడుదలను మార్పును పరిగణనలోకి తీసుకోవాల్సిందిగా పవన్ కల్యాణ్ కోరారు.

## అందరూ అదానీకి భయపడుతున్నారు!

- అదానీ నీ బీజేపీ కాపాడుతుంది
- ఈ దేశంలో సామాజిక న్యాయం లేదు
- దేశాన్ని కార్పొరేట్ల కు కట్టబెట్టారు
- పాదయాత్రలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి



**విజయవాడ, మహానాడు:**

భారత రాజ్యాంగం ఎంతో గొప్పది. 140 కోట్ల జనాభాకు ప్రజాస్వామ్యం అందించింది. భిన్నత్వంలో ఏకత్వం మన రాజ్యాంగం. ప్రాథమిక హక్కులు, లౌకిక వాదం మనకు రాజ్యాంగం నుంచి కల్పించబడ్డాయి. మన రాజ్యాంగం ఎన్నో దేశాలకు ఆదర్శమని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు. ఆంధ్ర రత్న భవన్ నుంచి అంబేద్కర్ స్మృతి వనం వరకు భారత రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకొని ఆమె మంగళవారం పాదయాత్ర చేశారు. యాత్రలో పెద్ద ఎత్తున పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఏమన్నారంటే.. రాజ్యాంగాన్ని రక్షించడంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర ఎంతో ఉంది.

రాజ్యాంగానికి ప్రమాదం రాకుండా కాంగ్రెస్ పోరాడుతూనే ఉంది. కాంగ్రెస్ అధికారంలో ఉన్నపుడు రాజ్యాంగాన్ని నెత్తిన మోసింది. పౌరుల కోసం ఎన్నో హక్కులు కాంగ్రెస్ ప్రభుత్వం అనాడు కల్పించింది. కాంగ్రెస్ హయంలో ప్రాథమిక హక్కులు కాపాడబడ్డాయి. అన్ని మతాలను గౌరవించడంలో కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగం ఆదర్శం. మా నాయకుడు రాహుల్ గాంధీ ఇవ్వాళ రాజ్యాంగం పుస్తకాన్ని చేత పట్టాడు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేశాడు. బీజేపీ భారత రాజ్యాంగానికి విలువ ఇవ్వడం లేదు. ఇప్పుడు దేశంలో బీజేపీ రాజ్యాంగం నడుస్తోంది. బీజేపీ పాలనలో ప్రాథమిక హక్కులను విలువ లేదు. బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడితే గొంతు నొక్కుతున్నారు. బీజేపీ నీ విమర్శిస్తే కేసులు పెడతారు. ఈ దేశంలో స్వేచ్ఛా లేదు. మీడియా గొంతు కూడా నొక్కుతున్నారు.

ఈ రాష్ట్రంలో వైసీపీ రాజ్యాంగాన్ని గౌరవించడం లేదు. గెలిచిన ఎంఎల్ఏ అసెంబ్లీకి వెళ్ళాలి అనేది రాజ్యాంగం చెప్తుంది..

కానీ వీళ్లు మాత్రం అసెంబ్లీకి పోలేదు. అసెంబ్లీ కి పోనీ వాళ్ళు రాజ్యాంగం ప్రకారం రాజీనామాలు చేయండి. విద్యుత్ కొనుగోళ్ల విషయంలో ఎటువంటి దర్యాప్తు లేదు. అదానీ నీ బీజేపీ కాపాడుతుంది. జాయింట్ పార్లమెంట్ కమిటీ వేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తుంది. ఇక్కడ చంద్రబాబు కూడా ఎటువంటి యాక్షన్ లేదు. 1750 కోట్లు లంచం తీసుకుంటే కనీసం విచారణ లేదు. అందరు అదానీ కి బయపడుతున్నారు. మోడీకి బయపడుతున్నారు. అన్ని సాక్ష్యాలు ఉన్నాయని అమెరికా ఎఫ్‌బీఐ చెప్పినా దర్యాప్తు చేయడం లేదు. చంద్రబాబు ను ఏమనుకోవాలి? చంద్రబాబు ను డిమాండ్ చేస్తున్నాం. వెంటనే విచారణ కమిటీ వేయండి.

## రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకోవాలి

- రాష్ట్ర స్థాయి వాణిజ్య పన్నుల శాఖ సమీక్షా సమావేశంలో మంత్రి కేశవ్

**విజయవాడ, మహానాడు:** రాష్ట్ర స్థాయి వాణిజ్య పన్నుల శాఖ సమీక్షా సమావేశం ఆ శాఖ ముఖ్య అధికారి ఏ.బాబు అధ్యక్షతన రెండు రోజులపాటు జరిగింది. ముఖ్య అతిథిగా ఆర్థిక శాఖ, వాణిజ్య పన్నుల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ హాజరయ్యారు. ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ కూడా పాల్గొన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంత్రి "రాజ్యాంగ ప్రవేశిక" సామూహిక పఠనం చేయించడం తో సమీక్షా సమావేశం ఆరంభమయింది. ముఖ్యమంత్రి ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అప్పుల ఊబి నుండి అభివృద్ధి బాటలోకి తీసుకు రావడంలో భాగంగా లక్ష్యాల ను ఛేదించడానికి శాఖాపరమైన మార్గదర్శకాలను నిర్దేశించారు.

రాష్ట్రంలో వస్తు రవాణా రూపంలో జరుగుతున్న లీకేజీలను అరికట్టడానికి తగిన చర్యలను తీసుకోవడానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చురుకుగా




వ్యవహరించాలని మంత్రి సూచించారు. తద్వారా రాష్ట్రం లోని నిజాయితీగా పన్నులు చెల్లించే వ్యాపారస్తులు నష్టపోకుండా చూడాలన్నారు. ముఖ్యమంత్రి నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి వాణిజ్య పన్నుల శాఖ శాయ శక్తులా కృషి చేస్తుందని చీఫ్ కమీషనర్ హామీ ఇచ్చారు. సమావేశానికి రాష్ట్ర స్థాయి అధికారులు, డివిజన్ స్థాయి జాయింట్ కమిషనర్ లు , డిప్యూటీ కమిషర్ లు హాజరయ్యారు.




సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ ప్రజావేదిక వద్ద, భారతదేశ ఖ్యాతిని, ప్రపంచానికి చాటిచెప్పిన పవిత్ర గ్రంథం, మన రాజ్యాంగం.. ఈ గొప్ప రాజ్యాంగం ఆమోదం పొంది నేటికీ 75 వసంతాలు పూర్తైన సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యుడు కన్నా లక్ష్మి నారాయణ పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు.



సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యంపరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రూ.10,62,294/- చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.



ఢిల్లీలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కేంద్ర మంత్రి కార్యాలయంలో, గౌరవ పూర్వకంగా కలిసిన ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ(టీడీపీ) ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్.




విద్యతోపాటు విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు, క్రీడలు అన్నింటిలోనూ విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులలో నైపుణ్యాన్ని గుర్తించాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తనపల్లి రూరల్ మండలం రామకృష్ణాపురం, బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ లో, గెలుపొందిన విద్యార్థివిద్యార్థినీలకు బహుమతులు ప్రదానం చేసి, మాట్లాడారు.



చిలకలూరిపేట నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి, పేట సమగ్ర అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, స్థానిక శాసన సభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు, ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ ని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి కోరారు. ఉండవల్లిలోని మంత్రి నివాసంలో కలిసిన ఎమ్మెల్యే.. కొండవీడు కోటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని, అలాగే కొండవీడు కోటను జాతీయ రహదారికి కలిపే ప్రత్యేక బైపాస్ ను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. మరికొన్ని అభివృద్ధి పనుల విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకువెళ్ళారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 27, ఆగస్టు 2023 ||



## ప్రముఖ లిరిక్ రైటర్ కులశేఖర్ కన్నుమూత

టాలీవుడ్‌లో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ లిరిక్ రైటర్ కులశేఖర్ (53) హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కులశేఖర్ చికిత్స పొందుతూ మంగళవారం నాడు తుది శ్వాస విడిచారు. పాటల రచయితగా ఓ వెలుగు వెలిగిన ఆయన తర్వాతి రోజుల్లో మానసికంగా చాలా కుంగిపోయారు. విశాఖపట్నంకు చెందిన కులశేఖర్ మొదట హైదరాబాద్‌లో జర్నలిస్టుగా తన కెరీర్‌ను ప్రారంభించారు. ఆ తర్వాత లిరిక్ రైటర్‌గా మారారు. సిరివెన్నెల సీతారామశాస్త్రి వద్ద శిష్యరికం చేయడం ద్వారా సినిమా పాటలకు సంబంధించిన మెళకువలు తెలుసుకున్నారు. ప్రముఖ డైరెక్టర్ తేజ దర్శకత్వంలో వచ్చిన 'చిత్రం' సినిమా ద్వారా పాటల రచయితగా పరిచయమయ్యారు. ఆ తర్వాత 'జయం', 'నువ్వు నేను', 'భద్ర', 'సంతోషం', 'ఔనన్నా కాదన్నా', 'వసంతం', 'రామ్మా చిలకమ్మా', 'వసంతం', 'మృగరాజు', 'సుబ్బు', 'సైనికుడు' వంటి చిత్రాల్లో సూపర్‌హిట్ పాటలు రాశారు.




## "మిస్ యు" అంటున్న సిద్ధార్థ్



హీరో సిద్దార్థ్ నటించిన లేటెస్ట్ మూవీ మిస్ యు. ఎన్ రాజశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం నవంబర్ 29న గ్రాండ్ రిలీజ్ కి సిద్ధం అవుతోంది. ఈ మేరకు రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు. 7 మైల్స్ పర్ సెకండ్ సంస్థ నిర్మాణంలో ఈ చిత్రం తెరకెక్కింది. ఆషిక రంగనాథ్ హీరోయిన్ గా నటించారు. ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్ గా జరిగింది. సిద్ధార్థ్ తో పాటు హీరోయిన్ ఆశిక రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో సిద్ధార్థ్ మాట్లాడుతూ... నా తెలుగు ప్రేక్షకులకు నమస్కారం. మిస్ యు సినిమా నాకు చాలా ప్రేత్యేకం, డైరెక్టర్ రాజశేఖర్ వచ్చి ఈ కథ చెప్పినప్పుడు చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంది, చాలా రోజుల తరువాత ఒక క్యూట్ లవ్ స్టోరీ తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాను. గిబ్రాన్ ఈ సినిమా కోసం ఎనిమిది సూపర్బ్ ట్యూన్స్ ఇచ్చారు. మ్యూజికల్ లవ్ స్టోరీ గా మిస్ యు సినిమా నవంబర్ 29న థియేటర్స్ లో రాబోతోంది. ఈ సినిమా మీద నాకు నమ్మకం ఉంది, ఆడియన్స్ తప్పకుండా ఈ సినిమాను బాగా రిసీవ్ చేసుకుంటారని అనిపిస్తుంది. ఈ చిత్ర నిర్మాత శామ్యూల్ మాత్యూస్ డైరెక్టర్ రాజశేఖర్ అడిగింది ఇచ్చారు, సినిమాను మంచి ప్రొడక్షన్స్ వాల్యూస్ తో నిర్మించారు, మంచి ప్యాషన్ ఉన్న నిర్మాత, ఈ జనరేషన్ లో ఉన్న యంగ్ స్టర్స్ కు ఈ మూవీ బాగా కనెక్ట్ అవుతారు, అన్ని ఎలిమెంట్స్ తో మిస్ యు సినిమా రాబోతోంది. ఈ సినిమా తరువాత నాకు మరిన్ని మంచి లవ్ స్టోరీస్ రాబోతున్నాయి. మిస్ యు సినిమాను తెలుగులో నవంబర్ 29న రిలీజ్ చేస్తున్న ఏషియన్ సురేష్ సంస్థ కు ప్రేత్యేక కృతజ్ఞతలు. త్వరలో మరిన్ని మంచి సినిమాలతో మీముందుకు రాబోతున్నాను అన్నారు.

## అఖిల్ అక్కినేని నిశ్చితార్థం



అక్కినేని వారి ఇంట షాకింగ్ మీద షాకింగ్‌న్యూస్‌లు చెబుతున్నారు. ఏంటా షాకింగ్ అనుకుంటున్నారా... అదే ఇప్పటికే అక్కినేని నాగచైతన్య-శోభిత ధూళిపాళ వివాహం జరుగుతున్న సమయంలోనే తన రెండో కుమారుడి పెళ్లిపై నాగార్జున సంచలన ప్రకటన చేశారు. తనకు కాబోయే కోడలి పేరును ప్రకటించారు. త్వరలోనే వారి పెళ్లి చేయనున్నట్లు అధికారికంగా వెల్లడించారు. ఈ సందర్భంగా కొత్త జంటకు శు భాకాంక్షలు తెలుపుతూ ప్రకటన విడుదల చేశారు. తన కుమారుడు అఖిల్ నిశ్చితార్థం చేసుకున్నట్లు నాగార్జున ప్రకటించి శుభాకాంక్షలు తెలిపారు. జైనాబ్ రావడ్జీతో నేడు అఖిల్ ఎంగేజ్ మెంట్ అయింది. ఈ విషయాన్ని తాజాగా అక్కినేని ఫ్యామిలీ ప్రకటించింది. కుటుంబసభ్యులు, అతికొద్ది మంది సన్నిహితుల సమక్షంలో వీరి ఎంగేజ్ మెంట్ జరిగింది. వచ్చే ఏడాది వివాహం జరగనుంది. జైనాబ్ వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## 'రౌడీ వేర్' బ్రాండ్ కు "ఔట్ లుక్ ఇండియా బిజినెస్ అవార్డ్"

స్టార్ హీరో విజయ్ దేవరకొండ రౌడీ వేర్ బ్రాండ్ మరో గౌరవాన్ని దక్కించుకుంది. యూత్ లో ఈ బ్రాండ్ కున్న ప్రత్యేకత అందరికీ తెలిసిందే. తాజాగా ఔట్ లుక్ ఇండియా నిర్వహించిన బిజినెస్ అవార్డ్స్ 2024లో ఐకానిక్ ఇండియన్ స్ట్రీట్ వేర్ బ్రాండ్ అవార్డ్ రౌడీ వేర్ బ్రాండ్ గెల్చుకుంది. విజయ్ దేవరకొండ తరుపున ఆనంద్ దేవరకొండ ఈ అవార్డ్ ప్రదానోత్సవంలో పాల్గొని బహుమతి స్వీకరిం చారు. ఈ సందర్భంగా హీరో విజయ్ దేవరకొండ సోషల్ మీడియా ద్వారా స్పందించారు. రౌడీ వేర్ ను ఐకానిక్ బ్రాండ్ గా మార్చిన రౌడీస్ తో పాటు తన రౌడీ వేర్ టీమ్ కు విజయ్ దేవరకొండ థ్యాంక్స్ చెప్పారు. ఇలాగే సక్సెస్ ఫుల్ గా రౌడీ వేర్ ను ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు. స్టైలింగ్, మేకోవర్ లో తనకున్న ప్యాషన్ తో రౌడీ వేర్ బ్రాండ్ ను ఎప్పటికప్పుడు సరికొత్తగా యూత్ కు రీచ్




## "మెగా స్టార్ ఫ్యాన్" మూవీ ట్రైలర్



అల్లు ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌పై అల్లు శ్రీరాములు నాయుడు గారి నిర్మాణం లో కిరణ్ వారియర్ దర్శకత్వం లో తెరకెక్కుతున్న చిత్రం "మెగా స్టార్ ఫ్యాన్" ఈ సినిమా లో పింగ్ పాంగ్ సూర్య, డార్లింగ్ ఫేమ్ నర్సింహా కీలక పాత్రలలో నటించగా ఈ సినిమా ట్రైలర్ ను డైరెక్టర్ ఏ.కోదండ రామి రెడ్డి చేతులు మీదుగా విడుదల చెయ్యడం జరిగింది.

కోదండ రామి రెడ్డి మాట్లాడుతూ... సినిమా ట్రైలర్ చాలా బాగుంది మెగా అభిమానులు ఈ సినిమాని ఆదరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాన.. ఈ సినిమాలో నటించిన నటీనటులకు మరియు దర్శక నిర్మాతలకు ఆయన అభినందనలు తెలిపారు.

ఈ చిత్ర నిర్మాత అల్లు శ్రీరాములు నాయుడు మాట్లాడుతూ మా ట్రైలర్ దర్శకుడు కోదండరామి రెడ్డి చేతుల మీదుగా విడుదల అవ్వడం చాలా ఆనందంగా ఉంది .. చిరంజీవి మరియు కోదండ రామిరెడ్డి కాంబినేషన్ లో వచ్చిన ఎన్నో సినిమాలు ఎంత విజయం సాధించాయి మన అందరికి తెలుసు ..

మా సినిమా కూడా ఈ నవంబర్ 29 న విడుదల అవుతుంది .. ప్రేక్షకులందరూ చూసి ఆదరించాలని అన్నారు.



## "ఝాన్సీ ఐపీఎస్"గా ఆకట్టుకుంటదా?

ఆర్ కె ఫిలిమ్స్ పతాకంపై ప్రతాని రామకృష్ణ గౌడ్ నిర్మాతగా, బ్యూటీ క్వీన్ లక్ష్మీ రాయ్ ప్రధాన పాత్రలో గురుప్రసాద్ దర్శకత్వంలో తమిళంలో విడుదలై ఘన విజయాన్ని సాధించిన "ఝాన్సీ ఐపీఎస్" చిత్రం ఈనెల 29న తెలుగులో గ్రాండ్ గా విడుదలకు సిద్ధమైంది. ఈ చిత్రాన్ని అత్యధిక థియేటర్లలో భారీ స్థాయిలో రిలీజ్ కు ప్లాన్ చేశారు నిర్మాత ఆర్.కె. గౌడ్. తాజాగా "ఝాన్సీ ఐపీఎస్" సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత ఎ గురురాజ్ మాట్లాడుతూ – "ఝాన్సీ ఐపీఎస్" సినిమా కంటెంట్ చాలా పవర్ ఫుల్ గా ఉంది. ఈ చిత్రంలో లక్ష్మీ రాయ్ యాక్షన్ ప్రేక్షకుల్ని బాగా ఆకట్టు కుంటుంది. ఈ చిత్రం మంచి ఆదరణ పొంది నిర్మాతగా రామకృష్ణ గౌడ్ గారికి విజయాన్ని అందించాలని కోరుకుంటున్నా అన్నారు.



## వేదికకి "ఫియర్" ఏంటో?

హీరోయిన్ వేదిక లీడ్ రోల్ లో నటిస్తున్న సినిమా "ఫియర్". ఈ సినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్ పై ప్రొడ్యూసర్స్ డా. వంకి పెంచలయ్య, ఏఆర్ అభి నిర్మిస్తున్నారు. సుజాత రెడ్డి కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ కథతో దర్శకురాలు డా. హరిత గోగినేని ఫియర్ మూవీని రూపొందిస్తున్నారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్ లో కనిపించనున్నారు. "ఫియర్" సినిమా విడుదలకు ముందే వివిధ అంతర్జాతీయ ప్రతిష్టాత్మక ఫిలిం ఫెస్టివల్స్ లో 70 కి పైగా అవార్డ్స్ లను గెల్చుకుని కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. "ఫియర్" సినిమా రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేశారు మేకర్స్. డిసెంబర్ 14న ఈ చిత్రాన్ని గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళంలో రిలీజ్ చేసిన "ఫియర్" టీజర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144

డిజిటల్ న్యూస్ పేపర్
బుధవారం 27, ఆగస్టు 2023

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

### డిజిటల్ మీడియాలో ..


# జయహో "మహానాడు"

# 2,70,650

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1న ప్రారంభమైన మన
మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న,
మా అభిమాన పాఠకుల
అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్
మార్తి సుబ్రమణ్యం
సంపాదక సారధ్యంలో





బోడెపూడి సుబ్బారావు (BSR)
సారధ్యంలో

